మీ సమస్యను
మీడియాకు చెప్పాలని ఉందా?
M.V.S.G.TILAK
M.Sc B.Ed
Uttarandra Regional Bureau Chief
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp :9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com
సంప్రదించండి



# మనం
జనంకోసం అక్షర యజ్ఞం...

ఉమ్మడి
ఉత్తరాంధ్ర జిల్లాలు

09 సోమవారం ఫిబ్రవరి 2026 పేజీలు:8


# భక్తుల సౌకర్యాలే మా ప్రథమ ప్రాధాన్యం

♦ఆలయ ఈవో జె. వెంకట్రావు
♦నిత్య అన్నదాన భవనం, ప్రసాద తయారీ కేంద్రాల్లో ఈవో ఆకస్మిక తనిఖీ.
♦భక్తులతో స్వయంగా మాట్లాడి అభిప్రాయాలు సేకరించిన ఈవో.
♦నాణ్యతలో రాజీపడితే సహించేది లేదని అధికారులకు హెచ్చరిక.







**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి** సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారి దేవస్థానానికి విచ్చేసే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ఆలయ యంత్రాంగం ప్రధాన లక్ష్యమని దేవస్థాన కార్యనిర్వహణాధికారి జె. వెంకట్రావు స్పష్టం చేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆదివారం నాడు ఆయన మొదటిసారిగా ఆలయ పరిసరాలను, అన్నప్రసాద కేం ద్రాన్ని సహాయ కార్యనిర్వ హణాధికారి వాడ్రే వు రమణ మూర్తితో కలిసి క్షేత్ర స్థాయిలో విస్తృతంగా తనిఖీ చేశారు .ముందుగా నిత్య అన్నప్రసాద భవనాన్ని సంద ర్శించిన ఈవో ప్రసాదాల తయారీ విధానాన్ని ఉపయోగిస్తున్న నిత్యావసర సరుకుల నాణ్యతను నిశితంగా పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేసి, పరిశుభ్రతపై సంతృప్తి వ్యక్తం చేశారు. భక్తులకు వడ్డించే అన్నప్రసాదం అత్యంత రుచిగా, శుచిగా ఉండాలని, నాణ్యతా ప్రమాణాలను తూచా తప్పకుండా పాటించాలని అధికారులను ఆదేశించారు. తనిఖీలో భాగంగా ఈవో స్వయంగా అన్నప్రసాద రుచి విషయమై భోజనం చేస్తున్న భక్తులతో నేరుగా మాట్లాడారు. ప్రసాదం రుచి ఎలా ఉంది వడ్డనలో ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా? అని ఆరా తీశారు. భక్తుల నుంచి సాను కూల స్పందన రావడంతో ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈవో సిబ్బందితో మాట్లాడుతూ.. “దూర ప్రాంతాల నుండి స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులు మన అతిథులు. వారితో మర్యాదగా ప్రవర్తించి, సేవాభావంతో పనిచేయాలి” అని హితవు పలికారు. ప్రసాదాల తయారీలో కానీ, పంపిణీలో కానీ ఎక్కడా రాజీ పడకూడదని ఏఈవో రమణ మూర్తికి స్పష్టమైన ఆదేశాలు జారీ

2లో

# పర్యాటక ప్రాంతాలను పరిశీలించిన మంత్రి మండపల్లి



**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి :** రాష్ట్ర రవాణా శాఖ యువజన స్పోర్ట్స్ మంత్రివర్యులు మండపల్లి రాంప్రసాద్ రెడ్డి విశాఖపట్నం జిల్లాలో వివిధ ముఖ్యమైన పర్యాటక కేంద్రాలను పరిశీలించారు. అందులో భాగంగా కైలాసగిరి పైన ఉన్న కొత్తగా నిర్మించిన గ్లాస్ బ్రిడ్జ్ ను మరియు వివిధ పర్యాటక కేంద్రం పరిశీలించి మరింత అభివృద్ధి చేయాలని ఇదే రకమైన అభి వృద్ధిని మిగతా దగ్గర కూడా ఉండేలా చూడాలని కోరినారు. అదేవిధంగా కైలాసగిరి పైన పర్యాటక కేంద్రాలకు వచ్చే పర్యాటకులకు ఏపీఎస్ఆర్టీసీ బస్సులను మరింత పెంచుతావని అదేవిధంగా వివిధ పర్యాటక కేంద్రాలకు కొత్త బస్సులు రాంగానే అభివృద్ధి చెందుతావని తెలియజేసి అన్నారు. సంద ర్భంగా విశాఖపట్నం జిల్లాకు వంద ఎలక్ట్రికల్ బస్సులు మంజూర అయినాయని మరిన్ని బస్సులను విశాఖపట్నం కేటాయి స్తామని ఈ సందర్భంగా తెలియజేసియున్నారు. రవాణా శాఖ మాత్యులతోపాటు విఎం ఆర్డిఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, పార్వతీపురం శాసనసభ్యులు బూనే విజయ్ కుమార్, ఏపీఎస్ ఆర్టీసీఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విజయ గీత , రీజనల్ మేనేజర్ విశాఖపట్నం ఏపీఎస్ఆర్టీసీ బి అప్పలనాయుడు అసిస్టెంట్ మేనేజర్ మూర్తి చీఫ్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ మోహన్ రావ్, పాల్గొన్నారు.

# జగన్ రెడ్డి బిగాత్రే హిందూ ద్రోహానికి నిదర్శనం

లడ్డూ కల్తీ నుంచి ఆలయాలపై దాడుల వరకూ వైసీపీ హయాంలో అన్నీ అపవిత్రమే
టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు




**విశాఖపట్నం, మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ఫిబ్రవరి 08**:కేంద్ర బడ్జెట్–2026పై నిర్వహించిన మీడియా సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు మెరుగైన జీవన ప్రమాణాలు, స్థిరమైన ఉపాధి అవకాశాలు, దేశానికి దీర్ఘకాలిక ఆదాయ వనరులు సృష్టించే దిశగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్--2026 దేశ భవితకు బంగారు బాట వేసిందన్నారు.మౌలిక వసతుల అభివృద్ధికి సుమారు రూ.12 లక్షల కోట్లకు పైగా కేటాయింపులు పెరగడం దేశ అభివృద్ధిపై కేంద్రానికి ఉన్న స్పష్టమైన దూరదృష్టిని చాటుతుందన్నారు.దేశం అభివృద్ధి చెందాలంటే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అవసరమని, అదే ఉద్యోగాల సృష్టికి, ఆర్థిక వృద్ధికి పునాదిగా మారుతుందని తెలిపారు. రేపటి తరాలకు మెరుగైన అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో ఈ బడ్జెట్ రూపొందించబడిందన్నారు.ఈ చారిత్రక బడ్జెట్‌కు

2లో

# భోగాపురం ఎయిర్పోర్ట్ కనెక్టివిటీ రోడ్లను త్వరితగతిన పూర్తి చేయండి

-జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



**విశాఖపట్నం మనం న్యూస్ ,ఫిబ్రవరి 8:** భోగాపురం అంతర్జాతీయ ఎయిర్పోర్ట్ కు ప్రతిపాదించిన అనుసంధాన రోడ్లను త్వరితగతిన పూర్తి చేయాలని జీవీఎంసీ కమిషనర్ జీవీఎంసీ అధికారులకు ఆదేశించారు. ఆదివారం ఆయన జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పీవీ సత్యనారాయణ రాజు, చీఫ్ సిటీ ప్లానర్ ఏ. ప్రభాకర రావు, ఇతర ఇంజనీరింగ్ అధికారులతో కలిసి భోగాపురం ఎయిర్పోర్ట్ కనెక్టివిటీ రోడ్ల పనులను పరిశీలించారు. కమిషనర్ ముందుగా వేపగుంట నుండి జుత్తాడ వరకు 6.15 కిలోమీటర్ల రోడ్డును పరిశీలించి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆ రోడ్డులో వివిధ విభాగాల తో కూడిన పలు పనులు పెండింగులో ఉన్నాయని కమిషనర్ కు అధికారులు వివరించగా .., సంబంధిత విభాగాలైన వి.ఎం.ఆర్.డి.ఏ ,ఫారెస్ట్, డిఫెన్స్, ఈపీడీసీఎల్ విభాగాధికారులతో ఫోన్

10లో

# నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు



**పార్వతీపురం మన్యం జిల్లా. మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ఫిబ్రవరి 09** సోమవారం నిర్వహించే “ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు పార్వతీ పురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ప్రకటి ంచారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వ ర్యంలో నిర్వ హించే మం త్రులు, సెక్రటరీలు, హెచ్ఓడిల కాన్ఫ రెన్స్ కారణంగా “ ప్రజా సమ స్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంను “ రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున అర్జీదారులు సుదూర ప్రాంతాల నుండి వ్యయ, ప్రయా సలతో జిల్లా ఎస్పీ “ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక “ కార్యక్ర మానికి రావొద్దని, జిల్లా ప్రజలు (ఫిర్యాదు దారులు) ఈ విషయాన్ని గమనించగలరని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# ఫిబ్రవరి 12 జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి




**టెక్కలి ఫిబ్రవరి 08 మనం న్యూస్ :** లేబర్ కోడ్లు రద్దు చేయాలని సిఐటియు నాయ కులు నంబూరు షణ్ముఖరావు అన్నారు. ఆదివారం టెక్కలి సిఐటియు కార్యాలయంలో వివిధ కార్మిక సంఘాల నాయ కులు సమావేశం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబరు కోడ్‌లు 21-11-2025 నుండి దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చాయి, ఇంత వరకు ఉన్న 29కార్మిక చట్టాలను రద్దు చేశారు. కేరళ రాష్ట్రం మినహా మిగతా రాష్ట్రాల వాళ్ళం దరూ లేబర్ కోడ్స్ అమలు చేసేందుకు సిద్ధ పడ్డారు. బిజెపి అధికారంకు వచ్చిన తర్వాత వరుసుగా లేబర్ కోడ్స్, విద్యుత్ సవరణ బిల్లును, విత్త నాల సవరణ బిల్లు, ఆమోదింపు చేశారు దీనిని వ్యతిరేకిస్తూ అన్ని ట్రేడ్ యూనియన్లు రైస్ సంఘాలు కార్మిక సంఘాలు ఈ సమ్మెకు పిలుపు ఇవ్వడం జరిగింది. దేశంలో కార్పొరేట్లు ఒత్తిడితోనే పాలకవర్గం లేబర్ కోడ్సును అమల్లోకి తీసుకొచ్చి, కార్మిక వర్గాన్ని మరింత దోచు కోవడానికి సిద్ధపడ్డారు ఇంత వరకు కార్మికులకు ఉన్న హక్కులన్నీ తొలిగిపోతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా 8గంటల పని విధానాన్ని ఉంటే 12 గంటలకి మార్చారు, పదిమంది కార్మికులు కలిస్తే యూనియన్ రిజిస్ట్రేషన్ చేసుకునే వాళ్ళం, ఇప్పుడు వందమంది ఉంటే గాని యూనియన్ రిజిస్ట్రేషన్ అవ్వదు. పరిశ్రమలు తెరవాలన్నా మూసేయాలన్నా యాజమాన్లకి సర్వ హక్కులు ఇచ్చేశారు ఈఎస్ఐ, పిఎఫ్, బోనస్, కనీస వేతనం ఇటువంటి సదుపాయాలు లేకుండా చేసారు. లేబర్ కోడ్స వల్ల కాంట్రాక్ట్ కార్మికులకు ఉన్న హక్కులు హరించేశారు. కార్మి కుల కోసం సంక్షేమ బోర్డులు ఉన్న ఆ బోర్డులన్నీ రద్దు చేశారు. ఫిబ్రవరి 12 ఉదయం 9 గంట లకు టెక్కలి పాత బస్సుస్టాండు నుండి ఆర్‌టి సి కాంప్లెక్స్ వరకు ప్రదర్శన నిర్వహిస్తామని నాయకులు తెలిపారు. సమావేశంలో భవణ నిర్మాణ కార్మిక సంఘం నాయకులు దవళ లక్ష్మీనారాయణ ,బి.మల్లయ్య, గ్రానైట్ కార్మిక సంఘం నాయకుడు కె.గణేష్, దుర్గా ప్రసాద్, అంగన్వాడీ బి.రవణమ్మ, నిర్మల, రోల్.శ్రీదేవి, ఆశావర్కర్లు అన్నెపు సత్యవతి ,కమల, లక్ష్మి,డి.ధనలక్ష్మి, రైతు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బగాది వాసు దేవరావు, సుబ్రహ్మణ్యం తది తరులు పాల్గొన్నారు.

# ఉత్తమ గురూజీ అవార్డుతో సత్కారం



**రాజవొమ్మంగి ఫిబ్రవరి 8 మనం రిపోర్టర్:** రాజవొమ్మంగి మండల కేంద్రంలోని స్థానిక శ్రీఅల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చిత్రలేఖన ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న మిరియాల కొండబాబు ఉత్తమ గురూజీ అవార్డ్‌ను అందుకున్నారు. ఈమేరకు ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వడ్డాది చోడవరంలో జరిగిన 8వ జాతీయ స్థాయి చిత్రకళా వారోత్సవాల్లో చోడవరం చిత్ర కళా నిలయం ముఖ్య అతిథి చోడవరం సబ్ రిజిస్ట్రేషన్ అధికారి గీతాలక్ష్మీ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నట్లు తెలిపారు, దుశ్శాలువాతో సత్కరించి మెమెంటో అందించారని చెప్పారు. ఈ కార్యక్రమానికి విశాఖపట్నం ,శ్రీకాకుళం, హైదరాబాద్, గవరవరం, చెన్నై, నంద్యాల, మచిలీ పట్నం, రాజవొమ్మంగి (పోలవరం జిల్లా )తదితర ప్రాంతాలకు చెందిన ఎందరో చిత్రకారులు పాల్గొన్నారని తెలిపారు.అవార్డు ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ ఆదిలక్ష్మి, విద్యా కమిటీ ఛైర్మన్ మరిచర్ల శ్రీనివాస్, తోటి ఉపాధ్యాయులు ఆయనకి అభినందనలు తెలియజేశారు.

# భక్తుల సౌకర్యాలే మా ప్రథమ ప్రాధాన్యం

మొదటిపేజి తరువాయి

చేశారు.రానున్న రోజుల్లో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని మరిన్ని సౌకర్యాలను మెరుగుపరుస్తామని, స్వామివారి సేవలో ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# అడవి అందాలు మనసును హత్తుకుంటున్నాయి ప్రముఖ సినీ కథల రచయిత యండమూరి వీరేంద్రనాథ్

**చింతపల్లి, మనం న్యూస్ ఫిబ్రవరి 8 :** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలంలోని తాజంగి-లంబసింగి ప్రాంతాలను ప్రముఖ సినీ కథల రచయిత యండమూరి వీరేంద్రనాథ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆదివారం చింతపల్లిలో నిర్వహించిన స్థానిక విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, చింతపల్లి ప్రాంతంలోని అడవి అందాలు ఎంతో ఆహ్లాదకరంగా, చల్లటి మంచు మబ్బులతో నిండిన వాతావరణంలో పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయని తెలిపారు. చుట్టుపక్కల విస్తరించిన పర్వతాలు, స్వచ్ఛమైన జలదారులు, హరిత అడవులు ప్రకృతి ప్రేమికులకు ప్రత్యేక అనుభూతిని అందిస్తున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా తాజంగి రిజర్వాయర్ వద్ద ఏర్పాటు చేసిన జిప్‌లైన్, నీటి బోటు షికారు వంటి పర్యాటక సౌకర్యాలు సందర్శకులను మరింత ఆకట్టుకుంటున్నాయని అన్నారు. ఇవి మనసును ఆనందింపజేసే విధంగా ఉన్నాయని ప్రశంసించారు. ఈ ప్రాంతాన్ని ప్రభుత్వాలు మరింత దృష్టిలో పెట్టుకుని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తే, గిరిజన



ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. పర్యటన సందర్భంగా తాజంగి పర్యాటక వికాస్ కమిటీ సభ్యులు యండమూరి వీరేంద్రనాథ్‌తో కలిసి ప్రాంతంలోని సహజ అడవి అందాలను తిలకించారు.

# ట్రైబల్ బ్రదరన్ అసెంబ్లీ కార్యక్రమాలు భవిష్యత్తులో ప్రజలకు మరింతగా ఉపయోగపడాలి

## -ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

**పాతపట్నం ఫిబ్రవరి 08 మనం న్యూస్ :** శ్రీకాకుళం జిల్లా, హిరమండలం మండలం, దాసుమాను గూడ గ్రామంలో ట్రైబల్ బ్రదరన్ అసెంబ్లీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు హాజరయ్యారు. శాసనసభ్యులు మాట్లాడుతూ సమాజంలో నైతిక విలువలు,ఐక్యత, సేవాభావం మరింత పెరగాలని ప్రజల మధ్య సోదర భావాన్ని పెంపొందించడంలో ఇటువంటి ఆధ్యాత్మిక సామాజిక





కార్యక్రమాలు ఎంతో కీలకపాత్ర పోషిస్తాయని తెలిపారు. ట్రైబల్ బ్రదరన్ అసెంబ్లీ ద్వారా జరుగుతున్న కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని భవిష్యత్తులో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం నిర్వహించినటువంటి ప్రముఖులకు 20000 ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో హిరమండలం మండలం ఎన్డీఏ నాయకులు,పాస్టర్లు, సేవకులు, సంఘనాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి సీఐ ఎం. వినోద్‌బాబు

**చింతపల్లి, మనం న్యూస్ ఫిబ్రవరి 8 :** చింతపల్లి మండలం అంతర్ల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ సోమలింగేశ్వర స్వామి వారి తీర్థ మహోత్సవముల సందర్భంగా చింతపల్లి మండలం చింతపల్లి పంచాయతీ పరిధిలోని అంతర్ల గ్రామంలో అంతర్ల ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చింతపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం. వినోద్‌బాబు, ఎస్ఐ వీరబాబు లు హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ ఎం. వినోద్‌బాబు మాట్లాడుతూ, యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని, క్రీడల వల్ల శారీరకంగా మరియు మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. విద్యతో పాటు క్రీడల్లో కూడా యువత రాణించాలని, ఎప్పుడూ పోలీస్ శాఖ యువతకు మద్దతుగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.ఎస్ఐ వీరబాబు మాట్లాడుతూ, యువత ఎటువంటి దారి తప్పే



కార్యక్రమాల్లో పాల్గొనకుండా క్రీడల వైపు దృష్టి సారించాలని సూచించారు. క్రీడల్లో పాల్గొనే యువతకు పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో సహకారం అందిస్తుందని చెప్పారు. యువతను మంచి మార్గంలో నడిపించేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీసా అధ్యక్షులు నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు కవడం శివ సంతోష్, కవడం ఈశ్వరరావు, కోరుకొండ విజయ్ రాజా, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలంటూ ఎమ్మెల్యే యం శిరీష దేవికి వినతి పత్రం అందజేత

రాజవొమ్మంగి ఫిబ్రవరి 8మనం రిపోర్టర్: ఉద్యోగులు ఉపాధ్యాయులు, పెన్షనర్లకు జరుగుతున్న ఆర్థిక నష్టాన్ని నివారించే నిమిత్తం అసెంబ్లీలో మా సమస్యలు లేవనెత్తడం ద్వారా సమస్యలు పరిష్కారానికి కృషి చేయగలరని యుటిఎఫ్ పోలవరం జిల్లా శాఖ పక్షాన రంపచోడవరం శాసన సభ్యులు మిరియాల శిరీష దేవికి శనివారం వినతి పత్రం ఇవ్వడం జరిగిందని యుటిఎఫ్ నాయకులు తీగల బొజ్జియ్య తెలిపారు.ఈ మేరకు వినతి పత్రం వివరాలు ఇలా ఉన్నాయి. పిఆర్సి కమీషన్ ఛైర్మన్ ను వెంటనే నియమించాలని, పెండింగ్ డిఏలు విడుదల చేయాలి. 29% ఐ.ఆర్. వెంటనే ప్రకటించాలని, ఉద్యోగుల, పెన్షనర్ల బకాయిల చెల్లింపుకు రూట్మ్యాప్ ప్రకటించాలని, సిపిఎస్ రద్దు చేయాలని, మెమో 57 ప్రకారం 2004కు ముందు నియామక ప్రక్రియ పూర్తి అయిన వారికి పాత పెన్షన్ అమలు చేయాలని, హెల్త్ కార్డుల, మెడికల్ బిల్లులు సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఫిబ్రవరి 11 నుండి జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లో మా సమస్యలు ప్రస్తావించి, వాటి పరిష్కారం నిమిత్తం బడ్జెట్లో తగు నిధులు కేటాయించేలా మా తరపున ప్రయత్నించవలసిందిగా కోరుతున్నా



మన్నారు. యుటిఎఫ్ పోలవరం జిల్లా శాఖ తరపున జిల్లా కోశాధికారి టి. బొజ్జియ్య, పూర్వపు రాష్ట్ర కౌన్సిలర్ ఎం. ఉదయ్ మనోహర్ మరియూ యూటిఎఫ్ మండల కార్యకర్తలు బొంకు దొర బాబు, అగూరి వెంకటరమణ, చంటిబాబు, పాల్ బాబు, తాటితూరి హరిచంద్ర ప్రసాద్,రాజుబాబు, శివకృష్ణ, సత్యబాబు, రామస్వామి, తదితరులున్నారు.

## మహిళలకు డిఫెన్స్ అకాడమీ ఉచిత శిక్షణ ప్రారంభం

### వెబ్సైట్ ప్రారంభించిన ఫారెస్ట్ రేంజర్ రామ్ నరేష్



**చోడవరం మనం ప్రతినిధి :** చోడవరం గణేష్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో గత పది సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు డిఫెన్స్ ఉద్యోగాలకి శిక్షణ ద్వారా వందల మందిని ఉద్యోగానికి పంపించండి అందులో ముఖ్యంగా మహిళలకు ఉచిత శిక్షణ ఇవ్వడం ద్వారా అనేకమంది మహిళలకు ఉపాధి కల్పించడం వారిని పారా మిలటరీ ఆంధ్రప్రదేశ్ పోలీస్ ఉద్యోగాలుకి పంపించడం జరిగింది. అదేవిధంగా 2026లో వచ్చే డిఫెన్స్ ఉద్యోగాలకు సంబంధించి గణేష్ డిఫెన్స్ అకాడమీలో ఉచితంగా శారీరక దారుధ్య పరీక్షలకు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని దానికి సంబంధించిన ఆసక్తి కలిగిన వారు గణేష్ అకాడమీ Ganesh defenceacademy.in వెబ్సైట్ ద్వారా తమ పేర్లు నమోదు చేసుకోవచ్చని తెలియ జేయడం జరిగింది. ఈ వెబ్సైట్ ని బిర్లంగి రామనరేష్ ఫారెస్ట్ రేంజర్ చేతుల మీదుగా ప్రారం భించడం జరిగింది. కార్యక్ర మంలో ఆర్క్ ప్రసాద్, దేవుడు మాస్టారు ,ప్రసాద్ రాజు, డ్రాయింగ్ మాస్టర్ సూర్య నారాయణ, బలరాం, టీచింగ్ ఫ్యాకల్టీ మారుతి, గణేష్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ పుల్లేటి గణేష్, అకాడమీ విద్యార్థులు పాలొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ తొమ్మిదోవ కార్యవర్గం సమావేశం





**పెనుగొండ ఫిబ్రవరి 08 మనం న్యూస్ :** వాసవి పెనుగొండ వాసవి శాంతిదామంలో మహాసభ అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం అంగరంగ వైభవంగా జరిగింది. ఆర్యవైశ్య మహాసభ టీజీ వెంకటేష్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘాలు గ్రామస్థాయి నుంచి ప్రతిష్ట పరచాలని అందరూ కలిసి ఉండాలని సంఘంలోకి పార్టీల్ని తీసుకురావద్దని అందరూ పార్టీలకు అతీతంగా కలిసి ఉండాలని ప్రతి సంవత్సరం వాసవి పెనుగొండ కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శనం చేసుకోవాలని నూతన దంపతులు వచ్చి అమ్మవారిని దర్శనం చేసుకోవాలని గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర అధ్యక్షులు గౌర వించాలని మరియు మహాసభ జీవిత సభ్యత్వం ప్రతి ఒక్క కట్టాలని విజయవాడ ఆర్యవైశ్య మహాసభ భవనం నిర్మాణమునకు అందరూ సహకరించాలని మహా సభ అధ్యక్షులు సందేశం ఇచ్చారు. మార్చిలో జరిగే స్టేట్ ప్రెసిడెంట్ ఎన్నికలకు పెను గొండ సుబ్బారాయుడు ఎన్నికల అధికారిగా నియమించడం ఈ కార్యక్రమంలో 12 మంది ఆర్యవైశ్యులు సేవా కార్యక్రమాలు చేసిన వారిని గుర్తించి మహాసభ ఆధ్వర్యంలో సేవ పురస్కారం అవార్డులు జరిగినది పెనుగొండ సుబ్బారాయుడు మాట్లాడుతూ మహాసభ భవనం పనులు సర్వ వేగంగా జరుగుతున్నాయని ఈనెల 25వ తారీకు లోపల మొదటి స్లాబు పడుతుందని వారు తెలియజేశారు. ఈకార్యక్ర మంలో పొలిటికల్ చైర్మన్ కోటా సత్యం, ఇల్లూరి లక్ష్మయ్య, షేగు షణ్ముఖం నుదురుపాటి శ్రీనివాస్, కొప్పు రావూరి రజిని, శబరి వరప్రసాద్, పువ్వాడ చంద్రశేఖర్ అనేకమంది జిల్లా పి ఎస్ టి లు మహాసభ పాలకవర్గం అనేక మంది ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విద్యార్థుల ఇళ్లకు వెళ్లిన ప్రధానోపాధ్యాయురాలు

### విద్యార్థుల తల్లిదండ్రులతో విద్యార్థుల పరిస్థితిలపై చర్చించిన ప్రధానోపాధ్యాయురాలు



**అనకాపల్లి/ చీడికాడ మనం బ్యూరో :** పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న సమయంలో విద్యార్థుల విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టిని సావించడమే కాకుండా వారి పరిస్థితులను పరిశీలించేందుకు ప్రధానోపాధ్యాయురాలు విద్యార్థుల ఇళ్లకు వెళ్లి మరి తల్లిదండ్రులతో చర్చించారు. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని ఏపీ మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు వెంకటలక్ష్మి, సిబ్బంది శనివారం రాత్రి స్థానిక బిసి బాలికల హాస్టల్, విద్యార్థుల గృహాలను సందర్శించి విద్యార్థుల పరీక్ష సన్నద్ధత,ఈ సమయంలో తల్లిదండ్రులు పిల్లలపై తీసుకోవలసిన శ్రద్ధ తదితర విషయాలను విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చించారు. అనంతరం ఆదర్శ పాఠశాల హాస్టల్ లో రాత్రి బస చేసి బాలికలతో, వారి ప్రగతి గురించి చర్చించి పరీక్షల కోసం పూరిస్థాయిలో ఏకాగ్రతతో చదివి మంచి ఉత్తీర్ణతతో మార్కులు సాధించాలని విద్యార్థినులకు సూచించారు. శనివారం రాత్రి చీడికాడ మండలంలోని విద్యార్థుల నివాస గృహాలకు ప్రత్యేకంగా సిబ్బందితో కలిసి ద్విచక్ర వాహనాలతో పర్యటించి విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చించి విద్యార్థులకు పూర్తిస్థాయిలో సంపూర్ణ ఆహారం అందించాలని అలాగే వారికి చదువు పట్ల దృష్టి కలిగేలా ఏకగ్రత అందించాలని ఆటపాటలకు దూరంగా ఉండేలా చూడాలని సెల్ఫోన్లకు దూరంగా ఉంచాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు.ప్రభుత్వం నుంచి వచ్చిన 100 రోజుల యాక్షన్ ప్లాన్ ని అనుసరించి విద్యార్థులు పూర్తి శ్రద్ధతో పరీక్షల కోసం సిద్ధం కావాలని పాఠశాల నుంచి విద్యార్థులకు కావలసిన సహకారం అన్నివేళలా తాము అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# నేడే మాకవరం శ్రీ శ్రీ గంగమ్మ తల్లి ఉత్సవం

### అశేష జనవాహని మధ్య ప్రతి ఏడాది అంగరంగ వైభవంగా జరుగుతున్న ఉత్సవం

### బుడియాల సందడితో మొదలైన పండగ



**ముంచంగిపుట్టు, మనం ప్రతినిధి ఫిబ్రవరి 08:** అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండలం, మాకవరం పంచాయతీ కేంద్రంలో నేడే శ్రీ శ్రీ గంగమ్మ తల్లి ఉత్సవం ప్రారంభమవుతుంది. ఉత్సవానికి సంబంధించి బుడియాలు శనివారం పోలిపుట్టు జంక్షన్ వద్ద సందడి చేశారు. మాకవరం పంచాయతీ కేంద్రంలో ప్రతి ఏడది జరుగుతున్న శ్రీ శ్రీ శ్రీ గంగమ్మ తల్లి ఉత్సవాలను సరిహద్దు గ్రామాలైన అరవబీరు, కేందుపుట్టు, రామ్ పుట్టు, దోడిపుట్టు, మేబా, అలబీరు, అల్లంగిపడా, లబడ పుట్టు తదితర గ్రామాల ప్రజలు ఐక్యంగా ఎంతో ఉత్సావంగా అట్టహాసంగా, వైభవంగా ఉత్సవానీ నిర్వహిస్తున్నట్లు ఉత్సావ కమిటీ సభ్యులు డి పులంధర్, పి జగత్ రాయ్, గంగాధర్, పరశురాం, రఘుపతి పడాల్, ధనుర్జాయ్, రాజు, రాధాకృష్ణ, రామ్మూర్తి, గణపతి, బాబురావు తెలిపారు. ఏళ్ల తరబడి తమ పితరుల కాలం నుంచి ఉత్సవానికి కొనసాగిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. గంగమ్మ తల్లి ఉత్సవంలో సంస్కృతిక కార్యక్రమాలు, ఒడియా నాటికాలు, బ్యాండ్ మ్యూజిక్ తో దింసా కార్యక్రమం ఉంటుందన్నారు. అశేష జనవాహిని మధ్య సోమవారం జరిగే ఈ ఉత్సవంలో వేల సంఖ్యలో భక్తులు పాల్గొని తమ మొక్కుబలులను తీర్చుకుంటారని వారన్నారు.

# అరవై వేల చేప పిల్లలు విడుదల చేసిన ఎమ్మెల్యే శిరీషాదేవి



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 8 మనం రిపోర్టర్: చేపల పెంపకం ద్వారా అదనపు ఆదాయాన్ని పొందవచ్చునని రంపచోడవరం ఎమ్మెల్యే , రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి అన్నారు. రాజవొమ్మంగి మండలం అప్పలరాజు పేట వట్టిగెడ్డ రిజర్వాయర్ లో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా మత్స్య శాఖ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు, ఎపి ఐఐసి డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు సౌజన్యంలో జలాశయాల్లో చేప పిల్లలు విడుదల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జలాశయాల ద్వారా పంట పొలాలకు సాగు నీరుతో పాటూ మత్స్య సంపదను పెంచుకుంటే అదనపు ఆదాయాన్ని పొందవచ్చన్నారు. మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేప పిల్లలను విడుదల చేశారు.మత్స్య శాఖ సిబ్బంది ఎప్పటి కప్పుడు చేపల పెంపకం పై మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఉండే సొసైటీ సభ్యులకు మంచి సూచనలు సలహాలు అందిస్తూ అదనపు ఆదాయాన్ని పెంపొందించు కునేలా చూడాలన్నారు. ఆయా సొసైటీలు కూడా సక్రమంగా నిర్వహించుకుంటూ అభివృద్ధి చెందాలని సూచించారు. ప్రభుత్వం ద్వారా అందే రాయితీలు అందుతున్నాయా లేదా అనే విషయాలు సొసైటీ సభ్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆమె చేతులు మీదుగా వట్టిగెడ్డ రిజర్వాయర్ లో 5160 , గింజర్తి రిజర్వాయర్ లో 2850 చేప పిల్లలను విడుదల చేశారు. అందులో బొచ్చు, (రోహూ ) రాగండి , ఎర్రమైల జాతులకు చెందిన రకాల చేపలు విడుదల చేశారు. అలాగే భూపతిపాలెం రిజర్వాయర్ లో 25,763, దొరిసినపల్లి గ్రామంలో దెయ్యాల గుమ్మి, రిజర్వాయర్ లో 2580, అడ్డతీగల మండలం మద్దిగెడ్డ రిజర్వాయర్ లో 23,944 పిల్లలు విడుదల చేశారు. ఆయాచోట్ల సొసైటీ సభ్యులు మాట్లాడుతూ రిజర్వాయర్ ల అభివృద్ధి కొరకు, సొసైటీ సభ్యులు రిజర్వాయర్ లోకి చేపలవేటకు వెళ్లేటప్పుడు లైఫ్ జాకెట్లు, వగైరా అవసరాలు తీర్చాలని కోరారు స్పందించిన ఆమె మాట్లాడుతూ పై సమస్యల పరిష్కారము కొరకు ఉన్నతాధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో తెదేపా నేతలు నియోజవర్గ మహిళా అధ్యక్షురాలు ముప్పన సావిత్రి, మండల పార్టీ నాయకులు జెట్టి మధు , జనసేన మండల పార్టీ అధ్యక్షుడు బొదిరెడ్డి త్రిమూర్తులు, ముప్పన మోహన్, చీడిపల్లి అప్పారావు, మిరియాల నానిబాబు, వి ఎస్ ఎస్ చైర్మన్ నూకరాజు, జిల్లా మత్స్యశాఖ అధికారి ఎస్.దిల్ షాద్, ఎఫ్ డి ఓ ఎ సునీల్, వి ఎఫ్ఎ సత్యవతి, గ్రామ మత్స్యశాఖ సహాయకులు శివసాయి, సత్య నారాయణ, రామకృష్ణ , మునికుమారి, సొసైటీ అధ్యక్షులు మిరియాల శ్రీనుబాబు, చీడిపల్లి అప్పారావు, స్థానిక సర్పంచ్ అగూరి శుభ లక్ష్మి, వార్డు సభ్యులు మిరియాల కృష్ణవేణి, కుంజం సత్తిబాబు, కుంజం సత్య, అధిక సంఖ్యలో కార్యకర్తలు, తదితరులున్నారు.

# పేదల ఉపాధి పై దాడి చేస్తే సహించేది



**పార్వతీపురం జిల్లా ఫిబ్రవరి 08 మనం న్యూస్ :** పేదల ఉపాధిపై దాడి చేస్తే సహించేది లేదని పార్వతీపురం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ బత్తిన మోహన్ అన్నారు. ఆదివారం సీతానగరం మండల అధ్యక్షులు జాగాన భాస్కరావు ఆధ్వర్యంలో సమావేశం లో పాల్గొని పార్టీ బలోపేతం విషయమై చర్చలు జరిపారు. బత్తిన మోహన్ మాట్లాడుతూ ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర లో వైయస్ షర్మిల రెడ్డి పార్వతీపురం మన్యం జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా కార్యకర్తల సమీకరణ నేపథ్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు .. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో ఉందని ఈ విషయాన్ని గ్రామాలలో తెలియజేయాలని కోరారు . ఇప్పటికే మండలంలో గల కొన్ని గ్రామాలలో పర్యటించినట్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సీతానగరం మండల ముఖ్య కార్యకర్తలు పిట్ల సత్యనారాయణ, తీల్లా నర్సం నాయుడు పార్వతీపురం మన్యం జిల్లా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తీల్ల గౌరీ శంకరరావు, పట్ల సింగు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆ నిశ్శబ్ద ప్రవాహం ఎందరికో జీవనాధారం



కొండలు కోనలు దాటుకుంటూ నిశ్శబ్దంగా ప్రవహించిన ఆ నీరు..
గిరిజనుల పొలాల్లోకి చేరి ఆకలిని దూరం చేసింది.
తరతరాల జీవితాల్లో జీవనాధారంగా నిలిచింది.
ఇప్పుడు అదే నీరు పర్యాటకుల మనసులను దోచుకుంటూ
ఆనందాన్ని పంచుతోంది.
అదే తాజంగి రిజర్వాయర్.. ఎందరికో జీవనాధారం.



**చింతపల్లి మనం ప్రతినిధి, ఫిబ్రవరి 8:** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం లమ్మసింగి సమీపంలోని తాజంగి రిజర్వాయర్ ఈ ప్రాంత గిరిజనులకు కేవలం ఒక నీటి నిల్వ మాత్రమే కాదు. అది ఒక జీవన కథ. సుమారు 50 ఏళ్ల క్రితం, సాగునీరు లేక ఇబ్బందులు పడుతున్న గిరిజన రైతుల జీవితాల్లో వెలుగు నింపాలనే ఉద్దేశంతో ఈ డాం నిర్మాణాన్ని చేపట్టారు. కొండల మధ్య వృథాగా పారిపోతున్న నీటిని అడ్డుకుని పంట పొలాలకు మళ్లించాలన్న అప్పటి అధికారుల దూరదృష్టి నేడు వేల కుటుంబాలకు ఆశగా మారింది.ప్రారంభంలో సుమారు 750 ఎకరాల పంట పొలాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో నిర్మించిన ఈ రిజర్వాయర్, కాలక్రమంలో తన పరిధిని విస్తరించింది. కాలువలు అభివృద్ధి చెందడంతో నేడు ఈ డాం



ద్వారా సుమారు 1500 ఎకరాలకు పైగా సాగుభూములకు నీరు అందుతోంది. వరి పొలాలు పచ్చగా అలలాడుతూ, కూరగాయ తోటలు కళకళలాడుతూ గిరిజనుల కడుపులు నింపుతున్నాయి. వేసవిలోనూ నీరు అందుబాటులో ఉండటంతో రైతుల్లో భరోసా పెరిగింది.ఒకప్పుడు వర్షం పడితేనే పంట అన్న పరిస్థితి నుంచి, నేడు రెండు పంటలు పండించే స్థాయికి గిరిజన రైతులు చేరుకున్నారు. "నీరు ఉంది" అన్న నమ్మకమే వారి కుటుంబాలకు భవిష్యత్తు చూపించింది. పిల్లల చదువులకు, ఇంటి అవసరాలకు ఈ సాగునీరు ఆధారంగా మారింది. ఈ విధంగా తాజంగి రిజర్వాయర్ గిరిజనుల జీవితాల్లో ఒక నిశ్శబ్ద రక్షకుడిలా నిలిచింది.కాలం మారింది. లమ్మసింగి ప్రాంతం చలికాలపు మంచుకు చిరునామాగా మారింది.



అటవీ సౌందర్యాన్ని ఆస్వాదించేందుకు పర్యాటకులు పెద్ద సంఖ్యలో రావడం మొదలైంది. ఈ క్రమంలో తాజంగి రిజర్వాయర్ మరో కోణంలో వెలుగులోకి వచ్చింది. గిరిజనుల ఆకలి తీర్చిన ఈ నీరు, పర్యాటకులకు ఆనందాన్ని కూడా అందించగలదన్న ఆలోచనతో అధికారులు ముందుకు వచ్చారు.దీంతో తాజంగి రిజర్వాయర్ వద్ద బోటు షికారు, జిప్‌లైన్ వంటి పర్యాటక సౌకర్యాలను ప్రారంభించారు. నీలి నీటిమీద పడవ నెమ్మదిగా సాగుతుంటే చుట్టూ కొండలు, అడవులు, మబ్బులు కలిసి పర్యాటకులకు ఒక ప్రశాంతమైన అనుభూతిని అందిస్తున్నాయి. జిప్‌లైన్ ద్వారా గాలిలో విహరించే అనుభవం యువతను ప్రత్యేకంగా ఆకర్షిస్తోంది. ఒకప్పుడు నిశ్శబ్దంగా ఉన్న రిజర్వాయర్ ఇప్పుడు ఆనందపు చప్పుళ్లతో నిండుతోంది.ఈ పర్యాటక కార్యక్రమాల నిర్వహణ కోసం ఐటీడీఏ స్థానికంగా ఉన్న 40 మంది యువకులను ఎంపిక చేసి ఉపాధి కల్పించింది. ఒకప్పుడు ఉపాధి కోసం ఊరు విడిచి వెళ్లాల్సిన పరిస్థితి ఎదుర్కొన్న యువత, నేడు తమ గ్రామంలోనే పని చేస్తూ ఆత్మగౌరవంతో జీవిస్తోంది. ఈ రిజర్వాయర్ వారికి ఉపాధినే కాదు, ఊరిపట్ల గర్వాన్ని కూడా ఇచ్చింది.సాగునీరు వృథా కాకుండా పంట పొలాలకు మళ్లించాలనే సంకల్పంతో ఈ డాం నిర్మాణం చేపట్టిన అప్పటి అధికారులకు హ్యాట్సాఫ్ చెప్పక తప్పదు. అలాగే, వ్యవసాయానికి ఆటంకం కలగకుండా ఈ రిజర్వాయర్‌ను పర్యాటకాభివృద్ధికి కూడా వినియోగించాలన్న ఆలోచనకు రూపం ఇచ్చిన ఇప్పటి అధికారుల దూరదృష్టి అభినందనీయం.కొండలు కోనలు దాటుకుంటూ వచ్చిన ఆ నిశ్శబ్ద ప్రవాహం, తాజంగి ప్రజల గుండెల్లో స్థానం సంపాదించింది. నేడు అదే ప్రవాహం పర్యాటకుల మనసులను దోచుకుంటోంది. వ్యవసాయం నుంచి ఆనందం వరకూ సాగిన ఈ ప్రయాణంలో తాజంగి రిజర్వాయర్ నిజంగా ఎందరికో జీవనాధారంగా నిలుస్తోంది.

# నేడు బిజెపి విస్తృత స్థాయి సమావేశం

## --డి. పి. రాజు వెల్లడి



**ఆనందపురం. మనం న్యూస్. ఫిబ్రవరి 8:** బీజేపీ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు ఈ నెల 9వ తేదీ (సోమవారం) ఆనందపురం మండలం పరిధిలోని శుభశ్రీ ఫంక్షన్ హాల్ నందు బీజేపీ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు ఆనందపురం మండలం గొట్టిపల్లి గ్రామానికి చెందిన విశాఖ జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి డిపిజేఎస్ వి రత్నం(డిపిరాజు) చెప్పారు.ఈ సమావేశానికి బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పీ.వి. ఎన్. మాధవ్, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు సి. కుమారస్వామి, విశాఖ జిల్లా అధ్యక్షులు యం. పరశరామ రాజు ముఖ్య అతిథులుగా హాజరవుతారని పేర్కొన్నారు.బీజేపీ పార్టీ బలోపేతమే తమ అంతిమ లక్ష్యమని, ఆ లక్ష్య సాధన కోసం తామంతా సైనికుల్లా పని చేస్తామని స్పష్టం చేశారు. భీమిలి నియోజక వర్గంలో పార్టీని అన్ని విధాలుగా బలపర్చడమే కాకుండా, నాయకులు,కార్యకర్తల సమస్యలు అవసరాలపై సమీక్ష చేయాలనే ఉద్దేశంతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.విశాఖ జిల్లాతో పాటు నియోజకవర్గ పరిధిలోని బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్ర మానికి బాధ్యతగా తీసుకుని అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయ వంతం చేయాలని డిపి రాజు కోరారు. ఈ కార్యక్రమానికి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు పొట్నూరి కృష్ణారావు కూడా హాజరవుతున్నట్లు చెప్పారు.

# సంగీతకారుడికి సత్కారం



**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి**
పెదగంట్యాడ ఆలయాల్లో జరిగే ఆధ్యాత్మిక వేడుకల్లో తమ గళం ద్వారా భక్తులను ఆకట్టుకునే దుర్గా మల్లేశ్వర భక్తి గీతాంజలి వ్యవస్థాపకులు లాభాల దుర్గా ప్రసాద్‌ను పెదగంట్యాడ హెచ్ బి కోలనీలోని వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా సన్మానించారు.అన్నమాచార్య కీర్తనలను ఆలపించిన ఆయన్ను సంగీత మాధురి అధ్యక్షుడు అద్దశీకి రాఘవాచార్యులు సాలువాతో సత్కరించి భక్తిగాన వతంస అనే బిరుదును ప్రదానం చేశారు.ఈ సందర్భంగా రాఘవాచార్యులు మాట్లాడుతూ తమ కీర్తనలతో భక్తుల మనసును రంజింపజేస్తూ ఆధ్యాత్మిక సేవ చేస్తున్న దుర్గా ప్రసాద్ అభినందనీయులని కొనియాడారు.ఆలయ కార్యక్రమాల్లో దుర్గాప్రసాద్ దంపతులు తమవంతుగా సేవలను అందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

# లడ్డూపై అబద్ధాలు.. భక్తుల మనోభావాలతో ఆటలా?

## నిజాలు తేలినా చంద్రబాబు ఎందుకు క్షమాపణ చెప్పరు?
## - రాజకీయ లబ్ధి కోసం దేవుడిని వాడుకోవడం దుర్మార్గం
## -మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్



**మనం ప్రతినిధి ఫిబ్రవరి 07 నరసన్నపేట:** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో జంతువుల కొవ్వు కలిసిందని పచ్చి అబద్ధాలు చెప్పి, కోట్లాది మంది భక్తుల విశ్వాసాలను చంద్రబాబు నాయుడు దెబ్బతీశారు. ఇప్పుడు ఆ ఆరోపణల్లో నిజం లేదని దేశంలోని అత్యున్నత సంస్థలు తేల్చిచెప్పినా, ఆయనలో పశ్చాత్తాపం లేకపోవడం దురదృష్ట కరమని మాజీ ఉప ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ ధ్వజమెత్తారు. శనివారం నరసన్నపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు గానీ, గొడ్డు మాంసం కొవ్వు గానీ లేదని ఎన్ డి డి బి, ఎన్‌డిఆర్ ఐ వంటి ప్రతిష్టాత్మక సంస్థలు స్పష్టం చేశాయని ధర్మాన గుర్తుచేశారు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి అపవిత్రపు మాటలు మాట్లాడి తిరుమల ప్రతిష్టను చంద్రబాబు మసకబార్చారు. రాజకీయ ప్రయోజనాల కోసం దేవుడిని, ప్రసాదాన్ని వాడుకోవడం క్షమించరాని నేరం. నిజాలు బయటపడ్డాక చంద్రబాబు, పవన్ కళ్యాణ్ భక్తులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తప్పుడు ప్రచారాలతో భక్తుల్లో సందేహాలు రేకెత్తించి, వారి మనోభావాలను గాయపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు.

**డైవర్షన్ పాలిటిక్స్.. దాడుల పర్వం...**పభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే ఇటువంటి దారుణమైన ఆరోపణలు చేస్తున్నారని ధర్మాన విమర్శించారు. చంద్రబాబు హయాంలోనే టీటీడీకి నాణ్యత లేని ట్యాంకర్లు వెళ్లాయని సీబీఐ విచారణలో తేలిందని, ఆ నిజాన్ని కప్పిపుచ్చేందుకు ఇప్పుడు వైఎస్సార్‌సీపీ నాయకులపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రశ్నిస్తున్న మా నాయకుల ఇళ్లను తగల బెట్టడం, అధికార బలంతో భయపెట్టడం వంటి చర్యలకు పాల్పడు తున్నారు. అయోధ్యకు పంపిన లడ్డూల విషయంలోనూ పవన్ కళ్యాణ్ పదేపదే అబద్ధాలు చెబుతూ భక్తులను అయోమయానికి గురిచేస్తున్నారని దుయ్యబట్టారు.

**ప్రక్షాళన అంటే ఇదేనా?**
టీటీడీని ప్రక్షాళన చేస్తానని చెబుతూ సమర్థులైన అధికారులను ఎందుకు బదిలీ చేస్తున్నారని ధర్మాన ప్రశ్నించారు. చంద్రబాబు తన నీచ ప్రచారాలను ఇప్పటికైనా కట్టిపెట్టి, హిందువుల మనోభావాలను గౌరవించాలని హితవు పలికారు. పరిపాలనలో ఘోరంగా విఫలమై, హామీలను అమలు చేయలేక దేవుడి పేరుతో రాజకీయం చేయడం మానుకోవాలని సూచించారు.ఈ విలేకరుల సమావేశంలో ఎంపీపీలు ఆరంగి మురళీధర్ , వాన గోపి ,ముద్దాడ బైరాగి నాయుడు, జెడ్పీటీసీ చింతు రామారావు,రాష్ట్ర కార్యదర్శి కరిమి రాజేశ్వరరావు , రాష్ట్ర 4లో

# స్వర్గీయ సత్యవతికి అవంతి నివాళులు



**ఆనందపురం. మనం న్యూస్. ఫిబ్రవరి 8 :** ఆనందపురం మండలం గొట్టిపల్లి పంచాయతీ (గొట్టి పిల్లి కళ్ళాలు) కు చెందిన సీనియర్ నాయకులు (గ్రంథాలయం మాజీ చైర్మన్) బంటుపల్లి మణి శంకర్ నాయుడు మాతృమూర్తి కీ.శే బంటుపల్లి సత్యవతి పెద్ద కర్మ (దశ దిన) కు హాజరై ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు నివాళులు అర్పించారు. అనంతరం మణి శంకర్ నాయుడు కుటుంబంతో సంభాషించి దైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా నాయకులు అవంతి తోపాటు పాల్గొన్నారు

# బ్యాడ్మింటన్ పోటీల్లో కార్పొరేటర్ ఉషశ్రీ 'గోల్డ్' మెడల్స్ జోరు

**క్రీడల్లో తమ సత్తా చాటుతున్న ఉషశ్రీ**
**జిల్లా స్థాయి మాస్టర్స్ ఛాంపియన్‌షిప్‌లో మూడు బంగారు పతకాలు కైవసం**






**విశాఖపట్నం మనం న్యూస్:ఫిబ్రవరి 08 :** గాజువాకలోని రాజీవ్ గాంధీ స్టేడియంలో ఆదివారం జరిగిన జిల్లా స్థాయి మాస్టర్స్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ - 2026 పోటీల్లో జీవీఎంసీ 43వ వార్డు కార్పొరేటర్ ఉషాశ్రీ అద్భుత ప్రదర్శన కనబరిచారు. ఈ టోర్నమెంట్‌లో ఆమె ఏకంగా మూడు విభాగాల్లో బంగారు పతకాలను సాధించి క్లీన్ స్వీప్ చేశారు.45 ఏళ్ల పైబడిన (45ం) విభాగంలో జరిగిన పోటీల్లో ఉషాశ్రీ తన ప్రతిభతో ప్రత్యర్థులను చిత్తు చేశారు. అద్భుత పోరాట పటిమ కనబరిచి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.సమన్వయంతో ఆడి స్వర్ణ పతకాన్ని సాధించారు.ఈ విభాగంలోనూ విజేతగా నిలిచి హ్యాట్రిక్ గోల్డ్ మెడల్స్‌తో జిల్లా ఛాంపియన్‌గా నిలిచారు.?ఒకే టోర్నీలో మూడు విభాగాల్లో విజేతగా నిలిచిన కార్పొరేటర్ ఉషాశ్రీని తోటి కార్పొరేటర్లు, క్రీడాకారులు మరియు అభిమానులు పెద్ద ఎత్తున అభినందిస్తున్నారు. ఈ విజయం పట్ల ఆమె స్పందిస్తూ.. నిరంతర సాధన, క్రీడల పట్ల ఉన్న మక్కువతోనే ఈ విజయం సాధ్యమైందని ఆనందం వ్యక్తం చేశారు.

## లడ్డూపై అబద్ధాలు.. భక్తుల మనోభావాలతో ఆటలా?

4వ పేజీ తరువాయి

పొందర కూరకుల విభాగం అధ్యక్షులు రాజపు అప్పన్న ,ఖూణూ చైర్మన్ నక్క తులసి దాస్, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు ఖ జన గుప్తా, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ముంజేటి కృష్ణారావు,జిల్లా అధికార ప్రతినిధి బార్ల వేణు గోపాల్ ,జిల్లా కార్యదర్శి యాళ్ళ శ్యామసుందర్ నియో జకవర్గ పంచాయతీ రాజ్ అధ్యక్షులు బగ్గు రమణయ్య, నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు సురంగి నర్సింగరావు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కల్లేపల్లి లక్ష్మణరావు, మండల అధ్యక్షులు కణితి కృష్ణారావు, వరుదు వంశీకృష్ణ ,సర్పంచ్ బురల్లి శంకర్, మండల బూత్ కమిటీ అధ్యక్షులు బబ్బోది ఈశ్వరరావు, మండల పంచాయతీ రాజ్ అధ్యక్షులు దంత రమణ , మండల RTI అధ్యక్షులు దుల్ల రమణ, కత్తిరి అప్పల నాయుడు,దమండల ఉపఅధ్యక్షులు నేతింటి రాజేశ్వరరావు , మండల యూత్ ఉప అధ్యక్షులు తోట భార్గవ్, కనపల అరవింద్, పంచిరెడ్డి శివ తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలి..ఎస్ఐ చినబాబు

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 8 మనం రిపోర్టర్:** రాజవొమ్మంగి మండలం జడ్డంగి పోలీస్ స్టేషన్ పరిధి వనకరాయి గ్రామంలో ఎస్ఐ చినబాబు సిబ్బంది ఆధ్వర్యంలో అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలంటూ గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గంజాయి నిరోధక చర్యలు, రోడ్డు భద్రత అవగాహన, మహిళలపై జరిగే నేరాల నివారణ, సైబర్ మోసాలు (సైబర్ ఫ్రాడ్స్) అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు, గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం వల్ల వ్యక్తిగత జీవితం మాత్రమే కాకుండా కుటుంబాలు, సమాజం మొత్తం నాశనమవుతుందని తెలిపారు. గంజాయి కేసుల్లో ఇరుక్కొంటే చట్టపరమైన కఠిన శిక్షలు, భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని వివరించారు.అలాగే రోడ్డు భద్రతపై ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, వేగ నియంత్రణ పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు నిర్లక్ష్యంతోనే జరుగుతాయని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు.మహిళలపై జరిగే నేరాల విషయంలో మహిళలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా భయపడకుండా పోలీసులను సంప్రదించాలని, చట్టం పూర్తిగా మహిళల రక్షణకు ఉందని వివరించారు. మహిళలపై దాడులు, వేధింపులు, గృహ హింస




వంటి నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సైబర్ మోసాలపై అనుమానాస్పద ఫోన్ కాల్స్, లింకులు, ఓటీపీలు, బ్యాంక్ వివరాలు ఎవరికీ ఇవ్వకూడదని సూచించారు. ఏవైనా సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని, లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, పోలీస్ శాఖ చేపడుతున్న చర్యలను అభినందించారు. ప్రజలు--పోలీసుల సమన్వయంతోనే నేరరహిత సమాజాన్ని నిర్మించవచ్చని ఎస్ఐ చినబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్డంగి పోలీసు స్టేషన్ సిబ్బంది వనకరాయి,గ్రామస్తులు ఉన్నారు.

# పిప్పళ్లు మోడీకి గిట్టు బాటు ధర కరువు...?

**కిలో పిప్పళ్ళ మోడీ రూ.280/-**
**నష్టపోతున్న గిరిజన పిప్పళ్లు మోడీ రైతులు..!**



**దుంబ్రిగుడ, మనం ప్రతినిధి :** అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన ప్రాంతంలో గిరిజన రైతులు సాగు చేస్తున్న పిప్పళ్లు మోడీకి సరైన గిట్టు బాటు ధర కరవైంది. గతేడాది పిప్పళ్లు మోడీ ధర రూ.400 నుంచి రూ.500 వరకు కొనుగోలు చేశారని అయితే ఈ ఏడాది మాత్రం కేవలం రూ.280 మాత్రమే వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారని పిప్పళ్లు మోడీ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎండనక వాననక కష్టపడి సాగు చేసిన తమకు సరైన గిట్టుబాటు ధర రావడం లేదని రైతులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా తాము గిరిజన ప్రాంతంలో జరిగే వారపు సంతలకు పిప్పళ్లు మోడీని విక్రయానికి తీసుకువస్తే వ్యాపారులు సిండికేట్‌గా మారి వారు నిర్ణయించిన ధరలకే కొనుగోలు చేసున్నారని దీంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఉన్నత అధికారులు చొరవ తీసుకుని తాము కష్టపడి సాగు చేసిన పిప్పళ్లు మోడీకి సరైన గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు కోరుతున్నారు.

# మనం దినపత్రిక ఉత్తరాంధ్ర విలేకరుల సమావేశం

## ◆ పత్రిక అభివృద్ధిపై చర్చింపు ◆ దిసా నిర్దేశం చేసిన తిలక్



**మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి :** మనం ఉత్తరాంధ్ర విలేకరుల మొట్టమొదటి సమావేశాన్ని విశాఖపట్నంలోని ఎండాడ వద్దగల రాయల్ గ్రాండ్ ఇన్ లగ్జరీ మరియు కంఫర్ట్ స్టే లో ఉత్తరాంధ్ర చీఫ్ బ్యూరో తిలక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో పత్రిక అభివృద్ధి, వార్త సేకరణ, వార్తల రచన, పత్రికకు ఆదాయ వనరుల సేకరణ పై తిలక్ విలేకరులతో చర్చించారు. అనంతరం జిల్లా ఇన్చార్జిలను నియమించి వారి ద్వారా పత్రిక అభివృద్ధికి చర్యలు చేపట్టే విధంగా సూచనలు చేశారు. విశాఖ పట్నం జిల్లా ఇన్చార్జిగా టీఏ రాము, అనకాపల్లి జిల్లా ఇన్చార్జిగా ఎంఎన్ కుమార్, అల్లూరి సీతారామరాజు జిల్లా ఇన్చార్జిగా మిన్ను నాయక్, మన్యం జిల్లా ఇన్చార్జిగా టీ గణేష్, శ్రీకాకుళం జిల్లా ఇన్చార్జిగా మహేష్ ను నియమించి వారి ద్వారా ఆయా జిల్లాల్లో రిపోర్టర్లను నియమించేందుకు వారి ఆధ్వర్యంలో రిపోర్టర్లు ఏ





విధంగా వార్తలు సేకరించాలో ఏ విధంగా పయనించాలో సూచనలు చేయించే విధంగా జిల్లా ఇన్చార్జి లకు తిలక్ ఆదేశాలు జారీ చేశారు. యాజమాన్య ఆదేశాలను తిలక్ ఇన్చార్జిలకు తెలియపరిస్తే ఇన్చార్జిల ద్వారా ఆయా జిల్లా విలేకరులతో ఇన్చార్జులు చర్చించి వార్తల సేకరణ పత్రిక అభివృద్ధి వంటి అంశాలపై దిసా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు , మన్యం, శ్రీకాకుళం జిల్లాల రిపోర్టర్లు పాల్గొన్నారు.

# జోగంపేటలో శ్రీ గౌరీ పరమేశ్వర ఉత్సవాలు ఘనంగా

**గొలుగొండ ఫిబ్రవరి 8మనం న్యూస్:** గొలుగొండ మండలం జోగంపేట గ్రామంలో శ్రీ గౌరీ పరమేశ్వర ఉత్సవాలు భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు వివిధ గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తులు శివపార్వతుల దర్శనం చేసుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో విజయవంతంగా జరుగుతున్నాయి



# అప్పయ్యదొర ఆశయాలు కొనసాగిద్దాం:తిలక్

## ♦నందిగాంలో అప్పయ్యదొర జయంతి వేడుకలు శ్రీనివాస్



**మనం న్యూస్ నందిగాము :** దివంగత ప్రియతమ నేత,మాజీ ఎమ్మెల్యే లిహనుమంతు అప్పయ్యదొర 91వ జయంతి వేడుకలు ఆదివారం నందిగాం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి టెక్కలి నియోజకవర్గ ఇన్చార్జ్ పేరాడ తిలక్ అప్పయ్యదొర విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ అప్ప య్యదొర నియోజకవర్గానికి చేసిన సేవలను కోనియాడుతూ అప్పయ్యదొర ఆశయాలను ప్రతిఒక్కరు కొనసా గించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నందిగాం మండలంలోని రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి అనుబంధ విభాగాల నాయకులు, ఎంపీపీలు,మండల అనుబంధ విభాగాల నాయకులు, సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు గ్రామ కమిటీ సభ్యులు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# జగన్ రెడ్డి బిగాగ్రీ హిందూ ద్రోహానికి నిదర్శనం

1వ పేజితరువాయి

మార్గనిర్దేశం చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కి, కేంద్ర ప్రభుత్వానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. డిప్యూటీ సీఎం, రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో దేశ అభివృద్ధికి తోడ్పడుతున్న కూటమి ప్రభుత్వాన్ని అభినందించారు.

**లడ్డూ కల్తీ -- హిందూ సమాజంపై ఘోరమైన ద్రోహం**

తిరుమల తిరుపతి దేవస్థానంలో కోట్లాది భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన లడ్డూ ప్రసాద తయారీలో కల్తీ నెయ్యి, సింథటిక్ ఘీ, రసాయనాలు వాడటం హిందూ సమాజంపై జరిగిన ఘోరమైన ద్రోహమని పల్లా శ్రీనివాసరావు తీవ్రంగా మండిపడ్డారు.కలియుగ దైవంగా కోట్లాది భక్తులు నమ్మే శ్రీ వేంకటేశ్వర స్వామి ప్రసాదానికే అవినీతి మచ్చ తేవడం వైసీపీ పాలనలో జరిగిన అత్యంత నీచమైన చర్య అని ధ్వజమెత్తారు.ఎన్డీడీబీ నివేదికలు, ఇతర ల్యాబ్ రిపోర్టులను పరిశీలిస్తే లడ్డూ తయారీలో కల్తీ జరిగిన విషయం ఎలాంటి సందేహానికి తావు లేకుండా స్పష్టంగా తేలుతోందని తెలిపారు.అధికారిక నివేదికలు కల్తీని నిర్ధారిస్తుంటే, మాజీ ముఖ్యమంత్రి ఒకవైపు “కల్తీ లేదని” చెబుతుండడం, అదే సమయంలో మాజీ టీటీడీ చైర్మన్ మాత్రం “కల్తీ జరిగింది” అని ఒప్పుకోవడం వైసీపీ లోపలి విరుద్ధతలకు నిదర్శనమని వ్యాఖ్యానించారు.

**కోట్లాది భక్తుల విశ్వాసాన్ని తాకట్టు పెట్టారు:**విచారణల్లో వెలుగులోకి వచ్చిన వివరాల ప్రకారం సుమారు 20 కోట్ల లడ్డూలు, దాదాపు 68 లక్షల కిలోల మేర “నెయ్యిగా పిలవబడే” పదార్థాన్ని ఉపయోగించినట్టు తేలిందన్నారు.పాలతో తయారైన స్వచ్ఛమైన నెయ్యి కాకుండా, పామ్ ఆయిల్, రసాయనాలు, ఇతర మూలకాలతో తయారైన సింథటిక్ ఘీ వాడినట్టు నివేదికలు స్పష్టం చేస్తున్నాయని తెలిపారు.లాభాల కోసం భక్తుల విశ్వాసాన్ని తాకట్టు పెట్టారని తీవ్రంగా విమర్శించారు.ఇది కేవలం ఆర్థిక అక్రమం మాత్రమే కాదని, హిందువుల మనోభావాలపై ప్రత్యక్ష దాడి అని అన్నారు.రోజుకు 70 వేల నుంచి 80 వేల మంది భక్తులు దర్శించుకునే తిరుమలలో, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేయడం చరిత్రలో మచ్చగా మిగిలిపోతుందని పేర్కొన్నారు.ఈ దుర్మార్గానికి బాధ్యులైన వారెవరివైనా సరే కఠిన శిక్షలు తప్పవని స్పష్టం చేశారు.

**ఆలయాలపై దాడులు -- వైసీపీ నిర్లక్ష్యం:** వైసీపీ హయాంలో కేవలం లడ్డూ వ్యవహారమే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా 200కు పైగా దేవాలయాలపై దాడులు జరిగినా నామమాత్ర కేసులు పెట్టి చేతులు దులిపేసుకున్నారని ఆరోపించారు.ఆలయాలపై దాడులు, హిందువులపై దాడులు జరిగినా ప్రభుత్వ నిర్లక్ష్యంతో దోషులు శిక్ష తప్పించుకున్నారన్నారు.జగన్ రెడ్డి వ్యక్తిగతంగా నాస్తికుడైనా, అధికారంలో ఉన్నప్పుడు హిందూ విశ్వాసాలను గౌరవించాల్సిన బాధ్యతను విస్మరించారని విమర్శించారు.తన హయాంలో హింసను ప్రోత్సహించి, ప్రజలపై దాడులు జరిపించి, ఇప్పుడు విక్టిమ్ కార్డ్ ప్లే చేస్తూ కులాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.గత ఐదేళ్ల పాలనలో కల్తీ మద్యం, కల్తీ నిర్మాణాలు, కల్తీ పాలన... చివరికి దేవుడి ప్రసాదానికీ కల్తీ చేసిన పాలన వైసీపీదని ఘాటుగా వ్యాఖ్యానించారు.

**హిందూ ధర్మంపై అవమానం కొనసాగింది:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఒకప్పుడు “ఏడు కొండలు కాదు రెండు కొండలు” అంటూ కలియుగ దైవాన్ని అవమానించిన ఘటనను గుర్తు చేస్తూ, అదే ధోరణి జగన్ రెడ్డి పాలనలో కొనసాగిందన్నారు.హిందూ ధర్మంపై నమ్మకం లేని నాయకత్వం అధికారంలో ఉంటే వ్యవస్థలు ఎలా దిగజారుతాయో తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారమే ప్రత్యక్ష ఉదాహరణ అని పేర్కొన్నారు.

**చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవు:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ వ్యవహారాన్ని బయటపెట్టి, నిజాలను ప్రజల ముందుంచిందని తెలిపారు.లడ్డూ తయారీలో పామ్ ఆయిల్ వాడటం, రసాయనాలు కలవడం, వాటి మూలాల ద్వారా జంతు కొవ్వు కూడా చేరినట్టు నివేదికలు చెబుతున్నా యని అన్నారు.తిరుపతి లడ్డూ స్వచ్ఛతను కాపాడాల్సిన బాధ్యత అందరిదని, ముఖ్యంగా పాలకులదని స్పష్టం చేశారు.ఈ కల్తీ వ్యవహారంపై అసెంబ్లీలో కూడా విస్తృతంగా చర్చించబోతున్నామని, హిందువుల మనోభావాలను దెబ్బతీసిన ప్రతి ఒక్కరిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని తేల్చిచెప్పారు.దేవుడి విషయంలో చేసిన పాపా నికి ఎవ్వరూ తప్పించుకోలేరని, న్యాయం తప్పక జరుగుతుందన్నారు.

# మాతృ మరణాల నివారణకు ప్రత్యేక సమావేశం

**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి**

విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరీంధిర ప్రసాద్, అధ్యక్షతన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.పి.జగదీశ్వర రావు, అధ్వర్యంలో కలెక్టర్ సమావేశ మందిరంలో మాతృ మరణాల పై డిస్ట్రిక్ట్ మెటర్నిటీ డెత్ సర్వేలేన్స్ రెస్పాన్స్ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్, డిసెంబర్ 2025 నెలలలో జరిగిన 3 మాతృ మరణాలు, నవంబర్ నెలలో నక్కవానిపాలెం పట్టణ ఆరోగ్యకేంద్ర పరిదిలో 1 మాతృ మరణం, భవాని గార్డెన్స్ పట్టణ ఆరోగ్యకేంద్ర పరిదిలో 1 మాతృ మరణం డిసెంబర్ నెలలో న్యూ గాజువాక పట్టణ ఆరోగ్య కేంద్రం పరిదిలో 1 మాత్ర మరణం పై సమీక్ష నిర్వహించారు. డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూమాతృమరణాలు ఇకముందు సంభవించకుండా చూసుకోవాల్సిన భాద్యత సంబందిత ఆరోగ్య కేంద్రం యొక్క మెడికల్ అధికారి పై ఆధారపడి ఉంటుందని మరియు సంబందిత ఏఎన్ఎం సమయానికి గర్భిణీ స్త్రీ కి అవసరమైన సేవలను గుర్తించి అందజేయాలని తెలియచేశారు. ఇకముందు మాతృమరణాలు జరిగితే చర్యలు తీసుకోబడతాయని, హై రిస్క్ గర్భిణీ లు ప్రసవానికి వచ్చినప్పుడు కాలయాపన చేయకుండా కేజీహెచ్ కు గాని వి జి హెచ్ కు గాని రిఫర్ చేయాలని ఆ విధంగా సురక్షిత కాన్పు జరిగేలా చూడాలని సూచించారు. ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు ఆడపిల్లలకు కౌమారదశ నుండి జరిగే మార్పులపై అవగాహన కల్పించాలని, గర్భిణీ స్త్రీలకు గర్భాధారణ నుండి అవగాహన కల్పించాలని సూచించారు. హైరిస్క్ గర్భిణీలను ముందుగానే గుర్తించి వారికి సమయానికి టీకాలు, పోషకాహారం మొ” ఆరోగ్య సేవలను అందేటట్లు చూడాలని తెలియచేశారు. హై రిస్క్ గర్భిణీ



స్త్రీలకు బర్త్ ప్లానింగ్ సక్రమంగా చేయాలని మరియు ఆయా గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య స్థితి పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశశీలో డా.శంకర్ ప్రసాద్, డి సి హెచ్ ఎస్, ఏపీ వివిపి డా.ఉషాప్రసాద్, సూపరింటెండెంట్, బి జి హెచ్ డా.సౌమిని, గైనకాలజిస్ట్, హెచ్ఓడి, కేజీహెచ్, డా.లూసి, డిఐఓ, డా.ఎన్.వి .సమత, విమెన్ హెల్త్ ఆఫీసర్, డా.రాదాకృష్ణ, జనరల్ మెడిసిన్, కేజిహెచ్ డా.శ్రీలక్ష్మి, అనస్తీసియా, డా.షర్మిల, గైనకాలజిస్ట్, అసోసియేట్ ప్రొఫెసర్, డా.ఆర్.ఎన్.నాయుడు, బ్లడ్ బ్యాంకు, కేజీహెచ్, డా.టి.అప్పారావు, ఎన్టీఆర్ వైద్య సేవ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్, శ్రీమతి ఎం.సత్యవతి, డి పి హెచ్ ఎన్ ఓ, పట్టాన ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, క్షేత్ర స్థాయి సిబ్బంది, సంబందిత ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యం పాల్గొన్నారు.

# నిత్య అన్నప్రసాద నిధికి భారీ విరాళం

## ♦'కొర్లపర తనూజ అపూర్వ దాతృత్వం



**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి**

సింహాచల పుణ్యక్షేత్రంలో కొలువై ఉన్న శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి పట్ల భక్తులు తమ భక్తి ప్రపత్తులను చాటుకుంటున్నారు. స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన ‘శ్రీ సింహాద్రినాథ శాశ్వత నిత్యాన్న ప్రసాద పథకానికి’ విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే ఆదివారం విశాఖపట్నం, అక్కయ్యపాలె కు చెందిన “కొర్లపర తనూజ తమ ఉదారతను చాటుకున్నారు.స్వామివారి నిత్య అన్నప్రసాద వితరణ కోసం 1,00,000/- (అక్షరాలా లక్షా రూపాయలు) నగదును దేవస్థానానికి విరాళంగా సమర్పించారు. ఈ మొత్తాన్ని దేవస్థానం ప్రోటోకాల్ కార్యాలయంలోని డొనేషన్ కౌంటర్లో చెల్లించి, రసీదును పొందారు.విరాళం అందించిన దాతలకు, బాండ్ నెం.1918ను దేవస్థాన ప్రోటోకాల్ పర్యవేక్షణ అధికారి త్రిమూర్తులు అధికారికంగా అందజేశారు. అనంతరం దాతలకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించబడింది. ఆలయ వేద పండితులు దాతలకు శాస్త్రోక్తంగా ‘వేదాశీర్వచనం’ చేశారు.? దాతలకు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, లడ్డూ ప్రసాదాలను అందజేశారు.

# భయభ్రాంతులకు గురి చేస్తున్న క్వారీ బాంబు పేలుళ్లు,

## బీటల వారుతున్న ఇళ్లు




**ఆనందపురం. మనం న్యూస్. ఫిబ్రవరి 8 :** పద్మనాభం మండలంలో క్వారీలు ఇష్టారీతిన క్వారీ బాంబు పేలుళ్లను అత్యధిక మోతాదులో పేలుడు మందును ఉపయోగించి బ్లాస్టింగ్ చేయడం వల్ల క్వారీకి దగ్గరగా ఉన్న ఇల్లు అన్ని భూకంపం వచ్చిందేమో అన్నంత రీతిగా ఆ ఇళ్లల్లో ఉన్న జనం భయభ్రాంతులకు గురవుతున్నారు. పద్మనాభం మండలం కృష్ణాపురం పంచాయతీలో ప్రధాన రహదారిగా అనుకొని ఉన్న ఆర్ఎస్ అనురాధ క్వారీ యాజమాన్యం ఆదివారం ఉదయం అత్యంత భారీ ఎత్తున క్వారీ బ్లాస్టింగ్ నిర్వహించడంతో క్వారీకి సమీపాన సుమారు 200 మీటర్ల దూరంలో ఉన్న ప్రభుత్వ కాలనీ, క్వారీకి అవతల వైపు ఉన్న ఓ ప్రైవేట్ పాఠశాల, మరో ప్రక్క కృష్ణాపురం కాలనీ మరియు ప్రభుత్వ కాలనీ వాసులు క్వారీ పేలుళ్ల శబ్దానికి భయభవంతులైరి. ఇప్పటివరకు ఎంత పెద్ద బ్లాస్టింగ్ ఎప్పుడూ జరగలేదని ఇలాంటి బ్లాస్టింగ్ లు మరిన్ని జరిగితే మేము ఎంతో శ్రమించి కట్టుకున్న మా ఇల్లులు బీటల వారి కూలిపోవడం ఖాయమని సమీప ప్రాంత నివాసులు వాపోతున్నారు. మైనింగ్ అధికారులు అండదండలు పుష్కలంగా ఉండటంతో అడిగే నాథుడు లేడన్న విధంగా క్వారీ యాజమాన్యం నచ్చినట్టుగా క్వారీ బ్లాస్టింగ్లు నిర్వహిస్తున్నారు. పద్మనాభం నుంచి తగరపువలసకు వెళ్లే ప్రధాన రహదారికి అనుకొని ఉండటం, దానికి సమీపాన పేదవారికి కేటాయించిన ప్రభుత్వ ఇల్లులు ఉండటం ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని అయినా సరే క్వారీ యాజమాన్యం తమ బ్లాస్టింగ్ ను అదుపు చేయలేకపోవడం వారికి అధికారులు, పెద్దలు అండదండలు పుష్కలంగా ఉండటం స్థానికులు తమ గోడును తెలియజేయలేకపోతున్నారు. క్వారీ రెన్యువల్ కోసం కి సర్వే కు వచ్చిన మైనింగ్ అధికారులకు ఆ క్వారీ యాజమాన్యం చేస్తున్న నిర్వాకాన్ని చూసిన ఏమీ పట్టలేనట్లు తమకేమీ సంబంధం లేదన్నట్లు వ్యవహరించారని కొందరు వ్యక్తులు వాపోయారు. బ్లాస్టింగ్లు ఆపి పేదవారి నివాసాలను భద్రత కల్పించాలని ప్రభుత్వ కాలనీవాసులు మొర పెట్టుకుంటున్నారు.

# అప్పయ్యదొర ఆశయాలు కొనసాగిద్దాం:తిలక్

## నందిగాంలో అప్పయ్యదొర జయంతి వేడుకలు

**మనం న్యూస్ నందిగాము :** దివంగత ప్రియతమ నేత,మాజీ ఎమ్మెల్యే లిహనుమంతు అప్పయ్యదొర 91వ జయంతి వేడుకలు ఆదివారం నందిగాం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి టెక్కలి నియోజకవర్గ ఇన్చార్జ్ పేరాడ తిలక్ అప్పయ్యదొర విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ అప్పయ్యదొర నియోజకవర్గానికి చేసిన సేవలనుకోనియాడుతూ అప్పయ్యదొర ఆశయాలను ప్రతిఒక్కరు కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నందిగాం మండలంలోని రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి అనుబంధ విభాగాల నాయకులు, ఎంపీపీలు,మండల అనుబంధ విభాగాల నాయకులు, సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు గ్రామ కమిటీ సభ్యులు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



# బీచ్ పరిశుభ్రత, సైక్లోథాన్ తో ముగిసిన "శిఖర్ సే సాగర్ తక్"

## విశాఖ నగర స్వచ్ఛతకు సులబ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సహకారం స్ఫూర్తిదాయకం. జీవీఎంసీ అదనపు కమిషనర్ పి.నల్లనయ్య.






**విశాఖపట్నం, మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ఫిబ్రవరి 8 :** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ, సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంయుక్తంగా నిర్వహించిన 'శిఖర్ సే సాగర్ తక్' స్వచ్ఛత, అవగాహన కార్యక్రమాలు బీచ్ పరిశుభ్రత, సైక్లోథాన్ కార్యక్రమాలతో ముగిశాయని ,విశాఖ నగర స్వచ్ఛతకు సులబ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సహకారం స్ఫూర్తి దాయకమని జీవీఎంసీ అదనపు కమిషనర్ పి. నల్లనయ్య పేర్కొన్నారు. ఆదివారం ఆయన ఆర్కే బీచ్ కాళీమాత దేవాలయం సమీపంలో జీవీఎంసీ, సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ నిర్వహించిన బీచ్ పరిశుభ్రత, సైక్లోతాన్ కార్యక్రమాల్లో సులబ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ కుమార్ దిలీప్, ప్రాజెక్టు డైరెక్టర్ ఆర్ పి సింగ్, అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ సంజయ్ మహారాజ్, విశ్రాంత ప్రొఫెసర్ ఎస్ రామకృష్ణారావు లతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనరు నల్లనయ్య ముందుగా అందరితో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మాట్లాడుతూ సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ జీవీఎంసీతో కలసి సంయుక్తంగా "శిఖర్ సే సాగర్ తక్" స్వచ్ఛత, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విశాఖ నగర ప్రజలలో పరిశుభ్రతపై మరింత చైతన్యం కలుగుతుందని, ముఖ్యంగా హిమాలయాల నుండి సముద్రాలు, నదులు, జలాశయాలు వరకు పరిశుభ్రతపై సులాబ్ ఇంటర్నేషనల్ చేపట్టిన స్వచ్ఛత, అవగాహన కార్యక్రమాలు అందరికీ స్ఫూర్తినిస్తున్నాయన్నారు. ముఖ్యంగా విశాఖ నగర ప్రజలు పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ వ్యర్థాలను కాలువలలో వేయరాదని, ఆ వ్యర్థాలు సముద్రాలలో కలసి జల జీవాలను నాశనం చేయడమే కాకుండా పర్యావరణానికి హాని కలిగిస్తు న్నాయన్నారు. జీవీఎంసీ పారిశుద్ధ్య కార్మికులు పగలు,రాత్రులు విశాఖ నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దుతున్నారని , ప్రజలు అవగాహనతో వ్యర్థాలను రోజు జీవీఎంసీ పారిశుద్ధక కార్మికులకు అందించి విశాఖ నగర పరిశుభ్రతకు అభివృద్ధికి సహకరిం చాలన్నారు. అనంతరం సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ "శిఖర్ సే సాగర్ తక్" సులాబ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ హిమాలయాలు, సముద్రాల పరిశుభ్రత పట్ల ప్రత్యేక కార్యాచరణ చేపట్టి ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తుందని, ఇప్పటికే సులాబ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఉత్తరాఖండ్, లక్నోలో దిగ్విజయంగా ఈ కార్యక్రమాలను నిర్వహించిందని, విశాఖ నగరం దేశంలోనే పరిశుభ్ర నగరంగా విశాఖ నగర ప్రజలు జీవీఎంసీ తీర్చిదిద్దుతుందని,అందుకే విశాఖ నగరంలో స్వచ్ఛత అవగాహన కార్యక్రమాలను రెండు రోజులు పాటు నిర్వహించామన్నారు. ఇది మొదటి దశ అని , ఇంకా మూడు దశల్లో బీచ్ బ్యూటిఫికేషన్, టాయిలెట్ కాంప్లెక్స్ నిర్మాణాలు, ఫిషర్మెన్ కమ్యూనిటీ అభివృద్ధి తదితర కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమాలకు సహకరించిన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ కు , జీవీఎంసీ యంత్రాంగానికి విశాఖ నగర్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రాజెక్టు డైరెక్టర్ ఆర్.పి. సింగ్ మాట్లాడుతూ "శిఖర్ సే సాగర్ తక్" పేరున సులబ్ ఇంటర్నేషనల్ నాలుగు దశలలో కార్యక్రమాలు నిర్వహిస్తుందని, విశాఖ నగరంలో ఇంకా మూడు దశల్లో నిర్వహిస్తామన్నారు. ఈ స్వచ్ఛత,అవగాహన కార్యక్రమాల్లో భాగంగా రెండవ రోజైన సముద్ర తీర పరిశుభ్రత, 15 సైకిళ్లను ఔత్సాహికులకు సంస్థ నిధులతో ఉచితంగా అందించి సైక్లోథాన్ కార్యక్రమం నిర్వహించామన్నారు . విశాఖ నగరంలో ప్రారంభించామని అందుకు ప్రజలందరూ పరిశు భ్రత పట్ల అవగాహన కలిగి విశాఖ నగర అభివృద్ధికి, పరిశుభ్రతకు సహకరించాలన్నారు. అనంతరం ప్రొఫెసర్లు ఎస్ రామకృష్ణారావు, వెంకయ్య, జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్ లు మాట్లాడుతూ 28 లక్షల గల విశాఖ నగర జనాభా




పారవేస్తున్న చేస్తున్న వ్యర్థాలను పారిశుద్ధ్య కార్మికులు పగలు, రాత్రులు చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తూ విశాఖ నగరాన్ని నిత్యం పరిశుభ్రంగా,సుందరంగా తీర్చిదిద్దుతున్నారని , ప్రజలు అవగాహన తో వ్యర్థాలను జీవీఎంసీ వాహనాలకు రోజు అందించాలని అన్నారు. విశాఖ నగర అభివృద్ధి కొరకు,ప్రజల అవగాహన కొరకు సులాబ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఈ స్వచ్ఛత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు.అనంతరం సైక్లోథాన్ లో 20 కిలోమీటర్లు సైక్లింగ్ చేసిన 15 మందిని , పెద్ద జాదార పేట ఫిషర్మెన్ కమ్యూనిటీ సంఘ పెద్దలను ప్రశంసా పత్రాలను అందించి అభినం దించారు.ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జోనల్ కమిషనర్లు కేశవ ప్రసాద్, డిపిఓ నాగార్జున, సహాయక వైద్యాధికారి బి.ప్రసాదరావు ,అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అవగాహన



**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి**
విశాఖపట్నం సిటీ పరిధిలోని పెందుర్తి పోలీస్ స్టేషన్ సిబ్బంది సమాజంలో భద్రతపై అవగాహన పెంపొందించేందుకు, విద్యార్థుల రక్షణ దృష్ట్యా, పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని నరవ బీసీ వెల్ఫేర్ హాస్టల్లో విద్యార్థులకు పెందుర్తి ఇన్స్పెక్టర్ కె.వి సతీష్ కుమార్ సూచనల మేరకు సబ్ ఇన్స్పెక్టర్ జిలాని చే అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు సోషల్ మీడియా మోసాలు, సైబర్ నేరాల ద్వారా జరిగే మోసాలు, మహిళల భద్రత చర్యలు, మత్తు పదార్థాల దుష్ప్రభావాలు, అలాగే అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్ వినియోగం గురించి అవగాహన కల్పిం చబడింది. విద్యార్థులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ పంచుకోకూడదని, ఏదైనా అనుమానాస్పద పరిస్థితి కనిపిస్తే వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించ బడింది.విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని శ్రద్ధగా విని, చురుకుగా పాల్గొని ప్రశ్నలు అడిగారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో భద్రతా అవగాహన, ఆత్మవిశ్వాసం బాధ్యతాయుత ప్రవర్తన పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించబడిందన్నారు. విద్యార్థుల భద్రత నేర నివారణ దిశగా ఇటువంటి అవగాహన కార్యక్రమాలను కొనసాగిస్తామని పెందుర్తి పోలీసులు తెలిపారు.

# కలెక్టరేట్‌లో నేడు పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్

## జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**విశాఖపట్నం, మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ఫిబ్రవరి 08:** విశాఖపట్నం జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం వరకు జరుగుతాయని, రెవెన్యూ అధికారులతో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు హాజరవుతారని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీ లను పూర్తి వివరాలతో సమర్పి ంచాలని సూచించారు. అలాగే 'మీ కోసం' కాల్ సెంటర్ 1100 సేవలు,Mee kosam. ap.gov.inవెబ్‌సైట్‌ను వినియోగించు కోవా లని కలెక్టర్ కోరారు.

# కుయిలంగిలో నీటి సమస్య పరిష్కరించిన సర్పంచ్



**ముంచంగిపుట్టు, మనం ప్రతినిధి ఫిబ్రవరి 08:** మండలంలో గల జోలపుట్టు పంచాయితీ కుయిలంగి గ్రామంలో నీటి సమస్యను పరిష్కరించినట్లు పంచాయతీ సర్పంచ్ దొర నీలకంఠం తెలిపారు. ఆదివారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో మంచినీటి సరఫరా చేసే మోటార్ షార్ట్ సర్క్యూట్ వల్ల కాలిపోవటంతో వారం రోజుల పాటు గ్రామస్తులు మంచినీటికి ఇబ్బందిపడ్డారని అన్నారు. ఈ విషయం గ్రామస్తులు తమ దృష్టికి తీసుకువచ్చారని, దీంతో ఆదివారం గ్రామంలో పర్యటించి నూతన మోటార్, ఫ్యానల్ బోర్డు, 2 గెట్ వాల్ తో పాటు 120 మీటర్ల కరెంట్ వైర్ ను పంచాయతీ నిధుల నుండి ఏర్పాటు చేసి గ్రామంలో నీటిని సరఫరా చేశామన్నారు. తక్షణమే స్పందించి గ్రామం నీటి సమస్యను పరిష్కరించి, నీటి సరఫరా చేసిన సర్పంచ్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# పీతలవానిపాలెం లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, గ్రంధాలయం ఒక అద్భుతం

## మిగిలిన వార్డులకి ఇది ఆదర్శం విశాఖ తూర్పు శాసనసభ్యుడు వెలగపూడి రామకృష్ణబాబు



**విశాఖపట్నం, మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ఫిబ్రవరి 8:** మహావిశాఖ నగరపాలక సంస్థ 22వ వార్డు పరిధిలోని పీతలవానిపాలెం లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ గ్రంథాలయం ఏర్పాటు చేయటం ఒక అద్భుతమని, విశాఖ మహా నగరంలో ఇదొక ఆదర్శమని విశాఖ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యుడు వెలగపూడి రామకృష్ణ బాబు కొనియాడారు. ఆదివారం ఉదయం ఆయన 22వ వార్డు కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఈ కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతూ వార్డు పరిధిలోని మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ ఇచ్చేందుకు యువకులకు కంప్యూటర్ల ద్వారా నైపుణ్యాన్ని పెంచి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ కేంద్రాలు స్థానిక కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ నేతృత్వంలో ఏర్పడ్డాయని చెప్పారు. కేవలం అభివృద్ధి పనులకే పరిమితం కాకుండా యువతి యువకుల నైపుణ్యాభివృద్ధి కి ఈ రకంగా కృషి చేయడం మంచి పరిణామం అని, మిగిలిన వార్డులకు ఇది ఆదర్శం కావాలని కొనియాడారు. అభివృద్ధి కార్యక్రమాల విషయంలో 22 వ వార్డు చాలా ఆదర్శంగా ఉందని, భవిష్యత్తులో కూటమి ప్రభుత్వం మరిన్ని పథకాల ద్వారా పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు అన్నిటిని పూర్తి చేస్తుందని హామీ ఇచ్చారు. స్థానిక కార్పొరేటర్ మూర్తి యాదవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక శాసనసభ్యుడు వెలగపూడి రామకృష్ణ బాబు సహకారంతో వార్డులో అభివృద్ధి కార్యక్రమాలు రూపొందుకున్నాయని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సెంటర్లను పీతలవాని పాలెం శ్రీకృష్ణ యువజన సంఘం స్వచ్ఛందంగా నిర్వహించనుండడం అభినందనీయమని ఆ సంఘానికి ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని స్పష్టం చేశారు. నగరపాలక సంస్థ పరిధిలోనే మొట్టమొదటి వెండింగ్ జోన్ ఈ వార్డులో ఏర్పాటు కాబోతుందని త్వరలోనే శాసనసభ్యుడు వెలగపూడి రామకృష్ణ బాబు చేతుల మీదగా అది కూడా ప్రారంభమవుతుందని చెప్పారు. విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, జనసేన నేత సతీష్ , జీవీఎంసీ జోనల్ కమిషనర్ శివప్రసాద్, కూటమి నేతలు గ్రామ కమిటీ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మోటార్ సైకిల్ ప్రమాదంలో వ్యక్తి మృతి



**చోడవరం : మనం ప్రతినిధి ఫిబ్రవరి 08:** మండలంలోని నరసాపురం ఇరుకు మదుం వద్ద గత అర్ధరాత్రి జరిగిన ఓ ప్రమాదంలో మోటార్ సైకిల్ పై వెళుతున్న షారుక్ ఖాన్ మోటార్ సైకిల్ స్కిడ్ అవ్వడంతో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు దీనిపై పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. బీహార్ రాష్ట్రం, గయా జిల్లా, ఇమామ్ గంజ్ మండల్, సుహెయిల్ గ్రామ కాపురస్తులు అయిన మహమ్మద్ వారిష్ ఖాన్ మరియు అతని తమ్ముడు మహమ్మద్ షరీక్ లు అనకాపల్లిలో గవరపాలెంలో నివాసం ఉంటూ గ్రనేట్, మార్బుల్ పని చేసుకొని జీవిస్తున్నారు అన్నారు. శనివారం ఉదయం మహమ్మద్ షారుక్ ఖాన్, షహనావజ్ లు కలిసి ఇూ31 డిబి 7547 నెంబరు గల మోటార్ సైకిల్ మీద అనకాపల్లిలోని గవరపాలెం నుండి బయలు దేరి కె. కోటపాడులో మార్బుల్ పని చెయ్యడానికి వెళ్లి, అక్కడ రాత్రి సుమారు 11 గంటల వరకు పని చేసుకొని, తిరిగి ఇద్దరు కలిసి అదే మోటార్ సైకిల్ మీద కె.కోటపాడు నుండి బయలు దేరి గవరపాలెం వస్తుండగా, మార్గ మధ్యలో రాత్రి సుమారు 11-30 సమాయంలో చోడవరం మండలం నరసాపురం ఇరుకు మదుం దగ్గరకు వచ్చే సరికి బండికి అడ్డంగా ఒక పిల్లి రావడం వలన దానిని తప్పించే క్రమంలో సడన్ బ్రేకు వేసే సరికి, మోటార్ సైకిల్ ప్రమాద వశాత్తు రోడ్డు మీద స్కిడ్ అయ్యి మోటార్ సైకిల్ మీద ఉన్న ఇద్దరు రోడ్డు మీద పడిపోవడంతో పిర్యాది తమ్ముడికి బలమైన గాయాలు అయినట్లు తెలిపారు. అదే మోటార్ సైకిల్ మీద వెనుక కూర్చున్న షహనావాజ్ కు ఎడమ చేతికి బలమైన గాయం తగలగా అక్కడ ఉన్నవారు 108 అంబులెన్సులో చోడవరం గవర్నమెంటు ఆసుపత్రికి తీసుకొని వెళుతుండగా, షారిక్ ఖాన్ మార్గమధ్యలో అతనికి తగిలిన బలమైన గాయాల వలన రాత్రి సుమారు 11-45 గంటల సమయంలో చనిపోయినట్లు ఇచ్చిన రిపోర్ట్ మీద చోడవరం స్టేషన్ సీఐ పి. అప్పలరాజు ఆదేశాల మేరకు ఎస్సై బి. జోగారావు కేసు రిజిస్టర్ చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# శారదా నదిలో పసికందు గల్లంతు



**చోడవరం : మనం ప్రతినిధి:** ఫిబ్రవరి 08, చోడవరం కోట వీధి లో నివాసముంటున్న బూరప సత్యవతి మానశిక పరిస్థితి బాగాలేక పోవడం తో ఆదివారం ఉదయం 42 రోజుల తన పసిబిడ్డను గోవాడ వద్ద శారద నదిలో జార విడిచినట్లు చెబుతున్నారు. దీనిపై పోలీసులు అందించని వివరాలు ఇలా ఉన్నాయి. మునగపాక మండలం, నరేంద్రపురం గ్రామంకు చెందిన లీలాకి బంటు శివతో 2025 మార్చి లో వివాహం అయినట్లు వారికి ఒక బాబు వున్నట్లు తెలిపారు. ప్రసవం తరువాత లీల తీవ్రమైన డిప్రెషన్ కి లోనై, ఒకరోజు లీల తన బిడ్డను ఇంటి వద్ద వదిలి ఊరిలో గల పెద్దకొండకు వెళ్లినట్లు, లీలను వెతికి తీసుకు వచ్చిన తరువాత లీల ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా చోడవరం కోట వీధిలో అద్దె ఇంట్లో ఉంటున్నట్లు తెలియజేశారు. లీలతో పాటు ఆమె భర్త, తల్లి, అత్త ఉంటున్నారని, శనివారం (07.02.2026) న లీల భర్త అయిన శివ తన సొంత గ్రామానికి వెళ్లగా, అదే రోజు రాత్రి సుమారు 11.20 నుండి 12.00 గంటల సమయం లో లీల కి మరల డిప్రెషన్ తన 42 రోజుల బిడ్డను తీసుకుని ఇంటి నుండి బయటకు వెళ్ళిపోయిందని తెలిపారు. విషయం తెలిసిన వెంటనే భర్త శివ వెతికగా, ఆదివారం ఉదయం 6.08 గంటల సమయంలో 100 కు ఫోన్ చేయడం, అలాగే 07.00 గంటలకు శివకి లీల ఫోన్ చేసి గోవాడ షుగర్ ఫ్యాక్టరీ దగ్గర ఉన్నానని చెప్పినట్లు తెలిపారు. శివ అక్కడకి వెళ్లి బాబు గురించి అడగగా బ్రిడ్జి దగ్గర బాబు తన చేతుల నుండి జారి నీటిలో పడిపోయాడని, ఎంత వెతికినను, బిడ్డ కనిపించలేదని చెప్పినట్లు పోలీసు లకు ఫిర్యాదు చేసినట్లు తెలియజేశారు. దీనిపై చోడవరం స్టేషన్ సీఐ పి. అప్పలరాజు ఆదేశాల మేరకు ఎస్సై బి. జోగారావు ఎన్.డి.ఆర్.ఆఫ్ దళాలతో నదిలో ఎంత వెతికినను పసికంధ దొరకపోవడంతో మిస్సింగ్ కేసుగా రిజిస్టర్ చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# బ్రహ్మకుమారీల విశ్వ శాంతి పాదయాత్ర





**చోడవరం : మనం ప్రతినిధి ఫిబ్రవరి 08:** ప్రజాపిత బ్రహ్మ కుమారీలు నిర్వహిస్తున్న 90వ పావన మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం చోడవరం పట్టణంలో విశ్వశాంతి పాదయాత్ర నిర్వహించారు. పరంజ్యోతి, పరమాత్మ మహాశివుని ఆశీస్సులతో సమస్త మానవాళి సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ శాంతియాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 15న మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని కొత్తూరు జంక్షన్ లో స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం పక్కన ద్వాదశ జ్యోతిర్లింగాలు, పరమశివుని ప్రత్యక్షత కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ జయప్రదం చేసి మహాదేవుని ఆశీస్సులు పొందవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# శ్రీదేవి భూదేవి సమేత కేశవని ఆలయంలో మహా అన్నదానం

**చోడవరం : మనం ప్రతినిధి ఫిబ్రవరి 08:** చోడవరం పట్టణంలోని పురాణ, చరిత్ర ప్రసిద్ధి చెందిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కేశవ స్వామి వారి 753వ వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవములు ముగింపు సందర్భంగా ఆదివారం భక్తులు, గ్రామస్తులకు మహా అన్నదానం జరిపినట్లు ఈ.వో ఎస్.వి.వి సత్యనారాయణ మూర్తి తెలియజేశారు. గత నెలలో ... స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజు, భక్తులు, దాతలు ఆధ్వర్యంలో శ్రీదేవి భూదేవి సమేత కేశవునికి 753వ వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలు నిర్వహించారు. ప్రతిరోజు ఉదయం శ్రీనివాస శరణాగతి మహా మండలి వారిచే స్వామివారికి సుప్రభాతం, విశేష హోమములు, విఖానస ప్రచార వాణి ౘ శ్రీ వేద నారాయణ ఆశ్రమం వారిచే కేశవ స్వామి వారి కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా ఆదివారం యజుర్వేద పారాయణం, సదస్యం, పండిత గోష్టి, సత్కారం తదితర కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. భక్తులు, పురప్రజలు స్వామివారి కళ్యాణ మహోత్సవములు, కైంకర్యములలో పాల్గొని, దేవదేవుని మహా ఆశీర్వచనములతో తరించవలసిందిగా ఆలయ కమిటీ విజ్ఞప్తి చేశారు.



చోడవరంలో గల శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కేశవస్వామి వారి 753వ వార్షిక కళ్యాణోత్సవముల ముగింపు సందర్భంగా సుమారు 1,200 మందికి పైగా భక్తులు, దాతలు పుర ప్రముఖులు స్వామివారి మహా అన్నప్రసాదాన్ని సంతృప్తిగా స్వీకరించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శనం సీతారామాచార్యులు, అర్చక బృందం తెలిపారు.

# ట్రైబల్ బ్రదరన్ అసెంబ్లీ సభలో :ఎంజీఆర్

**పాతపట్నం : మనం ప్రతినిధి ఫిబ్రవరి 08:** పాతపట్నం నియోజకవర్గం హిరమండలం మండలం దాసుమాన్ గూడ గ్రామంలో నిర్వహించిన ట్రైబల్ బ్రదరన్ అసెంబ్లీ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,సమాజంలో నైతిక విలువలు, ఐక్యత, సేవాభావం మరింత పెరగాలని, ప్రజల మధ్య సోదరభావాన్ని పెంపొందించడంలో ఇలాంటి ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలు ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయనితెలిపారు.ట్రైబల్ బ్రదరన్ అసెంబ్లీ ద్వారా జరుగుతున్న సేవా కార్యక్రమాలను అభినందిస్తూ భవిష్యత్తులో కూడా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను కొనసాగించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల ఎన్డీఏ కూటమి

# ఆస్ట్రేలియా బాటలో భారత్..

## పిల్లల సోషల్ మీడియా వాడకంపై నిషేధం?



**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి** చిన్నారులను డిజిటల్ వ్యసనం నుంచి రక్షించేందుకు కేంద్రం వారికి ప్రభుత్వం కఠిన నిర్ణయాల దిశగా అడుగులు వేస్తోంది. సోషల్ మీడియా వినియోగానికి సంబంధించి వయో పరిమితులు విధించే అంశంపై ప్రస్తుతం తీవ్రంగా కసరత్తు చేస్తోంది. ఇటీవల పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వేలోని సూచనలను ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తోందని కేంద్ర ఐటీ కార్యదర్శి ఎస్. కృష్ణన్ వెల్లడించారు. ఢిల్లీలో జరిగిన ఐసీఏఎన్ఎన్ సదస్సులో ఆయన ఈ కీలక విషయాలను పంచుకున్నారు.ముఖ్యంగా ఆస్ట్రేలియా వంటి దేశాలు ఇప్పటికే పిల్లల కోసం ప్రత్యేక వయో నిబంధనలు అమలు చేస్తున్నాయి. అదే తరహాలో భారత్‌లోనూ వయసు ధ్రువీకరణను తప్పనిసరి చేసే బాధ్యతను సోషల్ మీడియా సంస్థలకే అప్పగించే అవకాశం ఉంది. ఆన్‌లైన్ గేమింగ్ వ్యసనం, హానికరమైన కంటెంట్ వల్ల చిన్నారుల మానసిక స్థితి దెబ్బతింటోందని, ఇటీవలి ఘజియాబాద్ ఘటనలే ఇందుకు ఉదాహరణని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ క్రమంలోనే ఆన్‌లైన్ టీచింగ్‌ను తగ్గించి, పిల్లలకు సులువైన విద్యా పరికరాలను అందించాలని ఆర్థిక సర్వే సిఫార్సు చేసింది. ఆంధ్రప్రదేశ్, గోవా వంటి రాష్ట్రాలు కూడా సొంతంగా వయసు నిబంధనలు తెచ్చే ఆలోచనలో ఉండటం విశేషం. చీఫ్ ఆర్థిక సలహాదారు వి. అనంత నాగేశ్వరన్ కూడా డిజిటల్ ప్రపంచంలో పిల్లల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

# గ్రేటర్ విశాఖ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన

### రాష్ట్ర కళింగ వైశ్య కార్పోరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు

**విశాఖపట్నం : ఫిబ్రవరి 08 : మనం న్యూస్ :** విశాఖపట్నం జిల్లా , ఎంవిపి కో లనీ గ్రేటర్ విశాఖ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెగారక్తదాన శిబిరం కార్యక్రమం ఆదివారం ఉదయం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ కోమటి కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవింద రాజులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రతిఏటా పర్యా యాలు రక్తదాన శిబిరాలు నిర్వహించి ఎంతోమందికి ప్రాణదాతలుగా నిలుస్తున్నారనీ గ్రేటర్ విశాఖ యూత్ అసోసియేషన్ సభ్యులను వెలగపూడి రామకృష్ణ , చైర్మన్ గోవిందరాజులు అభినందించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుటూ రక్తదానం చేయడం వల్ల ఎంతో మంది ప్రాణాలు నిలుస్తాయి అన్నారు. . ఈ రక్తదాన శిబిరంలో సుమారు 111 యూనిట్లు రక్తాన్ని సేకరించారు.. రక్తదాతలను అతిథులు అభినందించారు. లెటర్ విశాఖ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఈ అసోసియేషన్ కి ఎల్లప్పుడూ ఏ అవసరం వచ్చినప్పుడు మా సహాయ






సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు... రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ వైశ్య కార్పోరేషన్ చైర్మన్ బోయలు గోవిందరాజులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వి.ఎం.ఆర్. డి. చైర్మన్ ప్రణవ్ గోపాల్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్, రాష్ట్ర కళింగ వైశ్య ప్రధాన కార్యదర్శి కోరాడ శ్రీనివాసరావు, డైరెక్టర్లు , జామి వెంకటరావు , తంగుడు సంతోష్ , ఊన సంతోష్ , డోకి రాజేష్ ,టంకాల రవిశంకర్, పొట్నూరు క్రిష్ణ మూర్తి , రాష్ట్ర కళింగ వైశ్య కార్పొరేషన్ మాజీ చైర్మన్ అందవరపు సూరిబాబు, మరియు గ్రేటర్ విశాఖ యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోరాడ రామకృష్ణ , సెక్రెటరీ చంద్రశేఖర్ , వర్కింగ్ ప్రెసిడెంట్ కింతలి గురు చరణ్ , క్యాషియర్ జామి రాజేష్ , గౌర అధ్యక్షులు లాడి సురేష్ తో పాటు రాష్ట్ర ప్రాంతీయ అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.ముందుగా ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజుల్ని సాలువాతో సన్మానించి సత్కరించారు. ఎమ్మెల్యేని కూడా రాష్ట్ర కళింగ కోమటి కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు సాలువతో సన్మానించారు.

# ఆరోగ్య సంరక్షణకు మెడికల్ క్యాంపులు ప్రయోజనకరం



**విశాఖ పట్నం, మనం న్యూస్ ఫిబ్రవరి 8:** ప్రజల ఆరోగ్య సంరక్షణకు మెడికల్ క్యాంపుల నిర్వహణ చాలా ప్రయోజన కరమని మార్కెటింగ్ శాఖ డిడి శ్రీనివాస్ కిరణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శోభ పేర్కొన్నారు. వారు ఆదివారం నగరంలోని ఎంవిపి కాలని రైతు బజార్లో జెసిఐ వైజాగ్ పవర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును సందర్శించారు. వారు మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణలో మెడికల్ క్యాంపులు ఇతోధిక పాత్ర పోషిస్తున్నా యన్నారు. ఈ మెడికల్ క్యాంపులను సమర్ధవంతంగా వినియోగించుకుని ప్రజలు తమకి ఉన్న అనారోగ్య సమస్యలను ముందుగానే గుర్తిస్తే వాటిని సులువుగా బాగు చేయించు కోవచ్చున్నారు. అనంతరం వారు రైతు బజార్లోని వివిధ స్టాల్స్ ను పరిశీలించారు. డ్వాక్రా, వికలాంగులకు కేటాయించిన స్టాల్స్ వద్దకు వెళ్ళి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని వారిని అడిగి తెలుసు కున్నారు. రైతు కార్డుపై నమోదు చేయబడిన మెయిన్ ఫార్మర్స్ ను అడిగి వివరాలు తె లుసు కున్నారు. వారానికి ఒక సారైనా మెయిన్ ఫార్మర్స్ తప్పనిసరిగా రైతు బజార్కు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బజార్ ఎస్టేట్ అధికారి వరహాలు, సహాయకుడు కనకరాజు, రైస్ కౌంటర్ మురళి, వాచ్ మన్ దేముడు, రైతులు, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమానస్పదంగా బాలిక మృతి



**అనంతగిరి: మనం న్యూస్ :** మండలంలో గరుగుబిల్లి పంచాయితీ పరిధిలోగల పూతిక వలస గ్రామ సమీపంలో అనుమానస్పదంగా బాలిక మృతి చెందింది. శనివారం ఉదయం గ్రామ సమీపంలో ఉన్న జీడి చెట్టుకు వేలాడుతూ తమ కుమార్తె పాడి రాములమ్మ (16) కనిపించినట్లు తండ్రి సింహాచలం తెలిపారు. అయితే ఈ బాలిక మృతిపై పలు సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ సందేహాలను పోలీసులు నివృత్తి చేయాల్సిన అవసరం ఉంది. బాలిక మృతిపై అనంతగిరి సబ్ ఇన్స్పెక్టర్ శంకర్రావు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు. మృతి చెందిన బాలిక శృంగవరపుకోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం ఇంటర్మీడియట్ చదువుతున్నట్లు తండ్రి తెలిపారు. ఇంటి వద్ద తమ కుమార్తెతో ఎటువంటి గొడవలు పడలేదని తండ్రి స్పష్టం చేశారు. ఏది ఏమైనా ఈ బాలిక మృతి కేసు పై సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉంది. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత వాస్తవాలు తెలుస్తాయని ఎస్ఐ శంకర్రావు తెలిపారు.

# మహిళలకు రక్షణగా శక్తి (ఎస్.ఓ.ఎస్) మొబైల్ యాప్

### ఎస్పీ ఎ.ఆర్.దామోదర్
### ప్రజలకు శక్తి మొబైల్ యాప్ పట్ల జిల్లా వ్యాప్తంగా అవగాహన కల్పిస్తున్న శక్తి బృందాలు

**విజయనగరం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి :** మహిళల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన శక్తి (ఎస్.ఓ.ఎస్) మొబైల్ యాపును ప్రతి మహిళ, యువత తన మొబైల్ ఫోనులో డౌన్లోడు చేసుకొని, తప్పనిసరిగా రిజిస్ట్రేషను చేసుకోవాలని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ - మహిళల మొబైల్ ఫోనులో శక్తి యాప్ నిక్షిప్తమై ఉంటే ఆపద సమయాల్లో రక్షణగా ఒక కుటుంబ సభ్యుడు మీకు తోడు ఉన్నట్లేనన్నారు. ఆపద సమయాల్లో శక్తి యాప్ లోని ఎస్.ఓ.ఎస్. బటన్ ను ప్రెస్ చేసినట్లయితే క్షణాల్లో పోలీసు బృందం మీరున్న ప్రాంతానికి చేరుకొని, రక్షణగా నిలుస్తారన్నారు. మహిళల భద్రతకు పోలీసులు సేవలను సులువుగా పొందేందుకు, వారికి అవసరమైన రక్షణ చట్టాలను, పోలీసు స్టేషను ఫోను నంబర్లు, మొబైల్ యాప్ నుండే ఫిర్యాదు చేసే అవకాశం, నైట్ షెల్టర్ల వివరాలను, ఫ్యామిలి కౌన్సిలింగు, సేఫ్ ట్రావెల్ సేవలను శక్తి మొబైల్ యాప్లో నిక్షిప్తం చేసి, మొబైల్ యాపును రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిందని జిల్లా ఎస్పీ అన్నారు. ముఖ్యంగా మహిళలు ఒంటరిగా ప్రయాణించే సమయంలో యాపు లోని సేఫ్ ట్రావెల్ ఆప్షన్ ఆన్ చేసుకొంటే, వారు సురక్షితంగా గమ్య స్థానంకు చేరుకొనే వరకు వారి ప్రయాణం పై పోలీసుశాఖ నిఘా పెడుతుందన్నారు. ఆపద సమయాల్లో సదరు మహిళలు పోలీసులకు సమాచారంను అందించలేని పరిస్థితుల్లో కూడా ఈ మొబైల్ యాప్ పని చేస్తుందన్నారు. అటువంటి సమయాల్లో కేవలం మొబైల్ ఫోనును గాలిలో షేక్ చేసినా, వారున్న లొకేషను, 10 సెకన్ల ఆడియో, వీడియోలు దగ్గరలో ఉన్న పోలీసు స్టేషనుకు చేరుతాయని, తద్వారా పోలీసులు సకాలంలో స్పందించి, కారకులైన వ్యక్తులపై చర్యలు చేపట్టి, వారికి రక్షణగా నిలిచే అవకాశం ఉంటుందన్నారు. కావున, ప్రతీ మహిళ, విద్యార్థిని స్వచ్ఛందంగా తమ మొబైల్ ఫోనులో తప్పనిసరిగా శక్తి యాప్ ను డౌన్లోడు చేసుకొని, రిజిస్ట్రేషను చేసుకోవాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. మహిళలు, విద్యార్థినులు తాము ఆపదలో ఉన్నామని భావిస్తే యాపులోని ఎస్.ఓ.ఎస్.బటన్ ప్రెస్ చేయాలన్నారు. రాత్రి సమయాల్లో మహిళలు నైట్ షెల్టర్లులో వేచి ఉండేందుకు దగ్గరలో ఉన్న నైట్ షెల్టర్ల వివరాలు, సమీపంలోని పోలీసు స్టేషన్లు ఫోను నంబర్లు, హెల్ప్ లైను నంబర్లు అందుబాటులో ఉంటాయని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు.శక్తి బృందాలు జిల్లా వ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాలను, బస్టాండులు, ఆర్టీసి కాంప్లెక్సులు, రైల్వే స్టేషన్లు, ముఖ్య కూడళ్ళు, కళాశాలలు సందర్శించి, మహిళలు, విద్యార్థినులకు శక్తి మొబైల్ యాప్ పట్ల విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ బృందాలకు ఎస్ఐలు నాయకత్వం వహిస్తున్నారని, శక్తి టీమ్స్ మఫ్టీలో వివిధ ప్రాంతాలను సందర్శిస్తూ, మహిళలకు రక్షణగా నిలిచే చట్టాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పట్ల, యాప్ పనితీరు పట్ల అవగాహన కల్పిస్తున్నట్లుగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్,ఐపిఎస్ తెలిపారు.



# బీచ్ వాకర్స్ ఫ్రెండ్స్ అసోసియేషన్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్‌గా లక్ష్మోజీ

**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ఫిబ్రవరి 08:** బీచ్ వాకర్స్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం గాయత్రీ విద్యా పరిషత్ ఆవరణలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షులు బొట్టా వేణుగోపాలరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ కార్యదర్శి దండు నాగేశ్వరరావు మాట్లాడుతూ, వయసు పెరిగే కొద్దీ సీనియర్ సిటిజన్లు శారీరక దృఢత్వం కోసం, మానసిక ఉల్లాసం కోసం క్రీడల్లో పాల్గొనడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. అనంతరం సిహెచ్. శ్రీరామమూర్తి సభ్యులకు పలు ఆరోగ్య సూత్రాలను వివరించారు. నిత్య జీవితంలో యోగా వ్యాయామం వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ, వృద్ధాప్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అసోసియేషన్‌లో క్రీడలను ప్రోత్సహించడానికి మరియు సభ్యుల మధ్య సత్సంబంధాలను పెంపొందించడానికి లక్ష్మోజీని 'స్పోర్ట్స్ కోఆర్డినేటర్'గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నియామకం పట్ల సభ్యులందరూ హర్షం వ్యక్తం చేశారు.సభ్యుల ఉత్సాహాన్ని పెంపొందించేందుకు



త్వరలోనే అసోసియేషన్ సభ్యుల మధ్య వివిధ క్రీడా పోటీలు నిర్వహించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఇందుకు సంబంధించిన ప్రణాళికను నూతన కోఆర్డినేటర్ లక్ష్మోజీ పర్యవేక్షిస్తారని కార్యదర్శి దండు నాగేశ్వరరావు తెలిపారు.ఈ సమావేశంలో అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కుమారపురంలో భూముల రీ సర్వేను పరిశీలించిన తహసీల్దారు మహేశ్వరరావు



**పాయకరావుపేట,ఫిబ్రవరి 8 మనం న్యూస్ :** మండలంలోని కుమారపురంలో జరుగుతున్న భూముల రీ సర్వే పనులను ఆదివారం తహసీల్దారు ఎస్ ఏ మహేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా రెవెన్యూ, సర్వే సిబ్బందికి పలు సూచనలు తెలియజేసారు. డి పట్టా, సీలింగ్ భూములకు సంబంధించిన పట్టాదారులు మరియు సాగుదారులతో మాట్లాడారు. భూములు రీ సర్వే పనులను పూర్తి పారదర్శకతతో నిర్వహిస్తున్నామని, ఈ సర్వే త్వరితగతిన పూర్తి చేసేందుకు రెవెన్యూ సిబ్బందికి సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వేయరు కె లోవరాజు, విఆర్ఏ కాకాడ బండే రావు, గంపల చిట్టిబాబు, కమ్యూనిస్ట్ పార్ట్ సీనియర్ నాయకులు చేపల శ్రీ రామ్మూర్తి, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

# విద్యతోనే అభివృద్ధి సాధ్యం -- బోసు బాబు



**ఆనందపురం. మనం న్యూస్. ఫిబ్రవరి 8 :** విద్యతోనే సమాజం, దేశం అభివృద్ధి సాధ్యమని శ్రీ మహాలక్ష్మి కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకులు ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్ అన్నారు. ఆనందపురం మండలం ఎల్.వి.పాలెం పంచాయతీ, నేలతేరు గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) దత్తత తీసుకుని మేము సైతం కస్తూరి భవిష్యత్తు నినాదంతో ఆదర్శ పాఠశాలగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.ఈ పాఠశాలలో 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు సుమారు 268 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరతను దృష్టిలో ఉంచుకుని లైబ్రరీ, ప్లేగ్రౌండ్, డైనింగ్ హాల్, హాట్ వాటర్ ప్లాంట్, సోలార్ సిస్టం, అతిథి గృహం వంటి ఆధునిక సదుపాయాలను లక్షలాది రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.గత ఏడాది పదో తరగతిలో 975 మార్కులు సాధించిన ఎన్. వసంతిని దత్తత తీసుకుని మాస్టర్ మైండ్ సీఏ చదివిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రతి 15 రోజులకు ఒకసారి వైద్య శిబిరాలు నిర్వహించి ఉచిత వైద్యం అందిస్తున్నట్లు చెప్పారు.కేజీబీవీతో పాటు దిబ్బడపాలెం, గిడిజాల హైస్కూల్ విద్యార్థులకు ప్రతిరోజూ అల్పాహారంగా పాలు, గుడ్లు అందిస్తున్నామని, ఈ సేవ 2000 సంవత్సరం నుంచి నిరంతరంగా కొనసాగుతోందని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత కోసం ఇద్దరు మహిళలను నియమించి నెలకు రూ.9,000 వేతనం చెల్లిస్తున్నట్లు పేర్కొన్నారు.విద్యార్థులకు కరాటే, యోగా వంటి ప్రత్యేక నైపుణ్య శిక్షణలు అందించేందుకు శిక్షకులను నియమించి నెలకు రూ.20 వేల చొప్పున వేతనం ఇస్తున్నామని తెలిపారు. వాలీబాల్, షటిల్, త్రోబాల్ వంటి క్రీడలకు అవసరమైన సామగ్రిని ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు.ప్రతి తరగతి గదిలో మైక్ అనౌన్స్మెంట్ వ్యవస్థ ఏర్పాటు చేసి, కార్యాలయం నుంచి ఒకేసారి సమాచారాన్ని వినిపించేలా చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయికి దీటుగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.ప్రస్తుతం కేజీబీవీ పాఠశాలలో 6వ నుంచి 10వ తరగతుల్లో 200 మంది, ఫస్ట్ ఇంటర్‌లో 38 మంది, సెకండ్ ఇంటర్‌లో 28 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. ఎంపీసీ గ్రూప్ మాత్రమే ఉండటంతో బైపీసీ, ఎంపీహెచ్‌డబ్ల్యూ వంటి ఇతర కోర్సులు ప్రారంభించాలని విద్యార్థులు కోరుతున్నారని వెల్లడించారు.పాఠశాల అభివృద్ధికి లైబ్రరీ, ప్లే గ్రౌండ్, హాట్ వాటర్ ప్లాంట్, వెయిటింగ్ హాల్, స్టేజ్ తదితర పనులపై భారీగా వ్యయం చేసినట్లు తెలిపారు. విద్యార్థుల విశ్రాంతి కోసం బంక్ బెడ్స్ ఏర్పాటు చేయనున్నట్లు, సుమారు 40 బెడ్స్‌కు లక్ష రూపాయల వరకు ఖర్చు అవుతుందని తెలిపారు.విద్యార్థులు విద్యతో పాటు సమాజ సేవపై అవగాహన కలిగి, విద్యార్థి దశ నుంచే సేవాభావాన్ని అలవర్చుకోవాలని ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్ ఆకాంక్షించారు.



ఘట్టమనేని శుభాష్ చంద్రబోస్
శ్రీ మహాలక్ష్మికల్చర్ అసోసియేషన్ అధినేత

# భోగాపురం ఎయిర్పోర్ట్ కనెక్టివిటీ రోడ్లను త్వరితగతిన పూర్తి చేయండి

ద్వారా కమిషనర్ సంప్రదించి త్వరి తగతిన సంబంధిత సమస్యలను పూర్తి చేయాలని వారికి తెలి పారు. అనంతరం వేపగుంట నుండి పినగాడి వరకు 3.92 కిలోమీటర్ల రోడ్డు పనులను పరిశీలించారు. ఆ రోడ్డులో ఎటువంటి సమస్యలు లేనందున త్వరితగతిన పను లకు సంబం ధించిన కార్యా చరణ వెంటనే చేపట్టాలని ప్రధాన ఇంజనీర్ సత్య నారా యణ రాజుకు, చీఫ్ సిటీ ప్లానర్ ప్రభాకర్ రావుకు కమిషనర్ ఆదేశించారు. ప్రజ లు, వాహనాల రాక పోకలకు సౌకర్యవంతంగా ఉండేం దుకుగాను భోగాపురం అంతర్జాతీయ ఎయిర్పోర్ట్‌కు వేపగుంట నుండి జుత్తాడ, వేపగుంట నుండి పినగాడి వరకు అనుసంధాన రోడ్ల నిర్మాణ పనులను ప్రతిపాదించడం జరిగిందని, రోడ్ల పనులలో ఆలస్యం వహించకుండా త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ,ఆదిశగా రోడ్ల పనుల్లో సమస్యలు ఉన్నట్లయితే వెంటనే సంబంధిత విభాగాల అధికారులతో సంప్ర దింపులు జరిపి వెంటనే పూర్తి చేయాలని ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ అధికారులకు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో పర్యవేక్షక ఇంజనీరు కే శ్రీనివాసరావు, కార్యనిర్వాహక ఇంజనీరు దిలీప్, తదితరులు పాల్గొన్నారు.



# పీతలవానిపాలెంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, గ్రంధాలయం ఒక అద్భుతం

## మిగిలిన వార్డులకి ఇది ఆదర్శం
## విశాఖ తూర్పు శాసనసభ్యుడు వెలగపూడి రామకృష్ణబాబు

**విశాఖపట్నంమామనం న్యూస్,ఫిబ్రవరి 8:** మహావిశాఖ నగరపాలక సంస్థ 22వ వార్డు పరిధిలోని పీతలవానిపాలెంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ గ్రంథాలయం ఏర్పాటు చేయటం ఒక అద్భుతమని, విశాఖ మహా నగరంలో ఇదొక ఆదర్శమని విశాఖ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యుడు వెలగపూడి రామకృష్ణ బాబు కొనియాడారు. ఆదివారం ఉదయం ఆయన 22వ వార్డు కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఈ కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతూ వార్డు పరిధిలోని మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ ఇచ్చేందుకు యువకులకు కంప్యూటర్ల ద్వారా నైపుణ్యాన్ని పెంచి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ కేంద్రాలు స్థానిక కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ నేతృత్వంలో ఏర్పడ్డాయని చెప్పారు. కేవలం అభివృద్ధి పనులకే పరిమితం కాకుండా యువతి యువకుల నైపుణ్యాభివృద్ధి కి ఈ రకంగా కృషి చేయడం మంచి పరిణామం అని, మిగిలిన వార్డులకు ఇది ఆదర్శం కావాలని కొనియాడారు. అభివృద్ధి కార్యక్రమాల విషయంలో 22 వ వార్డు చాలా ఆదర్శంగా ఉందని, భవిష్యత్తులో కూటమి ప్రభుత్వం మరిన్ని పథకాల ద్వారా పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు అన్నిటిని పూర్తి చేస్తుందని హామీ ఇచ్చారు. స్థానిక కార్పొరేటర్ మూర్తి యాదవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధి కారంలోకి వచ్చిన తర్వాత స్థానిక శాసనసభ్యుడు వెలగపూడి రామకృష్ణ బాబు సహకారంతో వార్డులో అభివృద్ధి కార్యక్రమాలు రూపొందుకున్నాయని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సెంటర్లను పీతలవాని పాలెం శ్రీకృష్ణ యువజన సంఘం స్వచ్ఛందంగా నిర్వహించనుండడం అభినందనీయమని ఆ సంఘానికి ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని స్పష్టం చేశారు. నగరపాలక సంస్థ పరిధిలోనే మొట్టమొదటి వెండింగ్ జోన్ ఈ వార్డులో ఏర్పాటు కాబోతుందని త్వరలోనే శాసనసభ్యుడు వెలగపూడి రామకృష్ణ బాబు చేతుల మీదగా అది కూడా ప్రారంభమవుతుందని చెప్పారు. విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, జనసేన నేత సతీష్ , జీవీఎంసీ జోనల్ కమిషనర్ శివప్రసాద్, కూటమి నేతలు గ్రామ కమిటీ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

